303423

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARARAO

ఉదయం *** విజయవాడ, బుధవారం 21—1—1970 Regd H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 56, సంచిక 286 6 పుటలు 12 పైసలు



కేపిటలిస్టుప్రజాస్వామ్యంకాదు, సామ్యవాదప్రజాస్వామ్యమే కొత్తకాంగ్రెస్‌లక్ష్యం

గుంటూరుజిల్లాకాంగ్రెస్‌కార్యకర్తలసభలో గురుమూర్తిప్రకటన

సంజీవరెడ్డి, నిజలింగప్ప ప్రభృతులు చెప్పే మాటలు నిజం కావని పి.సి.సి. అధ్యక్షుని విమర్శ

నిజాయితీలేని రాజకీయ వ్యవస్థ

రాజాజీ విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గుంటూరు, జనవరి 20: దేశంలో నియంతృత్వాన్ని నెలకొల్పటానికి ఇందిరాగాంధీ కాంగ్రెసు కృషిచేస్తున్నదని తప్పుడుప్రచారం జరుగుతోందని, నిజలింగప్ప కాంగ్రెసు కాపిటలిస్టు ప్రజాస్వామ్యం నెలకొల్పటానికి కృషిచేస్తుంటే మన కాంగ్రెసు సామ్యవాద ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పటానికి కృషిచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. వి. గురుమూర్తి నేడిక్కడ జరిగిన గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో స్పష్టంచేశారు.

శ్రీ పిడ్డి వెంకట సుబ్బయ్య, తులాబాల బాసి ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన గుంటూరు పెద్దబాలశిక్ష కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, రెవిన్యూ మంత్రి శ్రీ పి. శివశంకర్‌రెడ్డి, మంత్రులు శ్రీయుతులు పి. పి. పుల్లయ్య, ఆర్. నారపరెడ్డి, పిడుదాటి ఆదికేశవులు, ఎమ్మెల్యేలు శ్రీ పి. ఎస్. ఆనందరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ పిడ్డి సుబ్బయ్య, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పేదూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ చేబ్రోలు హనుమయ్య, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వి. కృష్ణారావు, శాసన సభ్యులు శ్రీ జి. రామస్వామిరెడ్డి, బి. వెంకటరెడ్డి, శ్రీమతి జయప్రద, కాసు వెంగళరెడ్డి, (ఎం. ఎల్. సి) అక్కిరి కోటయ్య (ఎం. ఎల్. సి), చిలకలూరి భావయ్యచౌదరి (ఎం. ఎల్. సి) కాంగ్రెసు ప్రముఖులు శ్రీయుతులు జి. ఎస్. రాజా పేట బావయ్య చెరువు సుబ్రహ్మణ్య శాస్త్రి మొదలగు వారలేకాక పాల్గొనారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సూతల పాటి జోసెఫ్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. గంగాధరరెడ్డి స్వాగతం పలికారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు గురుమూర్తి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం నాశనం అవుతున్నది అని కొందరు పెడబొబ్బలు పెడుతున్నారు. ఎక్కడో తెలియదు. టెలివిజన్ మీటింగు పిలవమంటే అది పిలవరించటం ప్రజాస్వామ్యమా? వల్లను పిల్లను తొలగించి మాకు మెజారిటీ ఉన్నది ప్రచారం చేయటం మనదా. కాబట్టి నియంతృత్వం నెలకొల్పి ప్రజాస్వామ్యం చేస్తున్నారని ఏమిరా? అని మనం తేల్చుకోవాలి.

అహ్మదాబాద్‌లో తీర్మానం చేశారు. రెండే తీర్మానాలు గమనిస్తున్నాయి. పేదవాడు కాకపోతే బాగుపడడం. మెజారిటీ అన్న కాంగ్రెసువారు లేరు అని లెక్కగట్టాల్సిన స్థితి ఏర్పడుతున్నది.

తరువాత బొంబాయి కాంగ్రెసు జరిగింది. దానిపేర్లు ఎవరు సిద్ధాంతకర్తగా నిర్మాణం చేయాలనటంలో తెలుస్తుంది. వారు కాపిటలిస్టు డెమొక్రసీ నిర్మాణం చేయాలని అంటే మనం సోషలిస్టు డెమొక్రసీ నిర్మాణం చేయాలని చెపుతున్నారు. దేనికైనా అడుక్కుపోవాలి. అందుకుగాను కార్యకర్తలు అన్నివిధాలా కూలంకషంగా అధ్యయనం చేసుకోవాలి.

సంజీవరెడ్డిగారు పర్యటన చేస్తున్నారు. తాలూక్కాలకెళ్లి పర్యటన చేస్తున్నారు. ఎక్కడ పర్యటన చేసినా సిద్ధాంతాలు ఏమైనా చెపుతున్నారా. తామేమి చేయదలుచుకున్నది చెపుతున్నారా?

బ్రహ్మానందరెడ్డిగారు దేశ స్వాతంత్ర్యాన్ని సిద్ధించిన వారిలో ఒకరు అని చెప్పాలి. హిందీ ఆందోళన వచ్చినప్పుడు, తెలంగాణా ఆందోళన వచ్చినప్పుడు, పంజాబు రాష్ట్ర కాంగ్రెస్‌లో చిక్కు వచ్చినప్పుడు మామూలు ప్రజాప్రతినిధిగా నిలబడి ఒక చరిత్రాత్మకపాత్ర నిర్వహిస్తున్నారు. సంఘంలో బహిష్కార్గా లకు పెనుకుడ్డ వర్గాలకు అండ దండలుగా ఆయన ఉంటున్నారు.

ప్రజాస్వామ్యంలో సమ్మతం ఉండి, సామ్యవాద సమాజాన్ని నిర్మాణం చేసేందుకు అల్పసంఖ్యాకులను రక్షించి కృషి చేయటానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషి చేస్తున్నారు. ఆయన తెలిపారు.

తరువాత గుంటూరు కాంగ్రెసు జరిగింది. దానిపేర్లు ఎవరు సిద్ధాంతకర్తగా నిర్మాణం చేయాలనటంలో తెలుస్తుంది. వారు కాపిటలిస్టు డెమొక్రసీ నిర్మాణం చేయాలని అంటే మనం సోషలిస్టు డెమొక్రసీ నిర్మాణం చేయాలని చెపుతున్నారు. దేనికైనా అడుక్కుపోవాలి. అందుకుగాను కార్యకర్తలు అన్నివిధాలా కూలంకషంగా అధ్యయనం చేసుకోవాలి.

సంజీవరెడ్డిగారు పర్యటన చేస్తున్నారు. తాలూక్కాలకెళ్లి పర్యటన చేస్తున్నారు. ఎక్కడ పర్యటన చేసినా సిద్ధాంతాలు ఏమైనా చెపుతున్నారా. తామేమి చేయదలుచుకున్నది చెపుతున్నారా?

బ్రహ్మానందరెడ్డిగారు దేశ స్వాతంత్ర్యాన్ని సిద్ధించిన వారిలో ఒకరు అని చెప్పాలి. హిందీ ఆందోళన వచ్చినప్పుడు, తెలంగాణా ఆందోళన వచ్చినప్పుడు, పంజాబు రాష్ట్ర కాంగ్రెస్‌లో చిక్కు వచ్చినప్పుడు మామూలు ప్రజాప్రతినిధిగా నిలబడి ఒక చరిత్రాత్మకపాత్ర నిర్వహిస్తున్నారు. సంఘంలో బహిష్కార్గాలకు పెనుకుడ్డ వర్గాలకు అండ దండలుగా ఆయన ఉంటున్నారు.

ప్రజాస్వామ్యంలో సమ్మతం ఉండి, సామ్యవాద సమాజాన్ని నిర్మాణం చేసేందుకు అల్పసంఖ్యాకులను రక్షించి కృషి చేయటానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషి చేస్తున్నారు. ఆయన

(మిగతా 4 వ పేజీలో)

సోమవారం రాత్రి విజయవాడ గాంధీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో ఎం.వి.రెడ్డి ప్రసంగించిన బహిరంగసభ దృశ్యం వేదికపై శ్రీయుతులు టి. వి. ఎస్. చలపతిరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీమతి అమ్మన్న రాజా, ప్రగడ కోటయ్య, జి. సి. కొండయ్య ప్రభృతులు ఉన్నారు.

ఇందిరాగాంధి మంత్రివర్గం కమ్యూనిస్టులపై ఆధారం

— నిజలింగప్ప వివరణ

బెంగళూరు, జనవరి 20: శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం కమ్యూనిస్టుల మద్దతు కారణంగా కొనసాగుతున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

ఈ పట్టణంలో పార్టీలో సభ్యులనుచేర్పించే ఉద్యమానికి శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేస్తూ, రాష్ట్రపతి ఎన్నికకు ముందు, తర్వాత జరిగిన సంఘటనలను వివరించి ఎవరికైనా సందేహాలు లేవో మందు తమ ఆశయాల సాధనను దృష్టిలో పెట్టుకోవలసినదిగా కోరారు. స్థలభేదం కోసం దేశాన్ని అమ్మడానికి సిద్ధంగా స్వార్థపరులు, అధికార వ్యామోహం కలవారు ఉన్నారని, ఎలా విప్లవంలో మనం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉన్నదనీ ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫాసిస్టు, కమ్యూనిస్టు భావాలను ప్రజలు అందించాలని కూడా ఆయన తెలిపారు.

రాజమండ్రి సభలో అల్లరి సంఘటన

కమ్యూనిస్టుపార్టీ ఖండన

హైదరాబాదు, జనవరి 20: గడచిన ఆదివారం సాయంత్రం రాజమండ్రిలో "కండిషెట్" నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు ప్రసంగించిన బహిరంగసభలో జరిగిన అల్లరితో తమపార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ సచివాలయం నేడు ప్రకటించింది.

ఈ అల్లరికి కారణం కమ్యూనిస్టుపార్టీయేనని రిక్షాకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామమూర్తి దానికి నాయకత్వం వహించారని 'అధికారవర్గాలు' కొన్ని పత్రికల ద్వారా ప్రకటించి వున్నవని, ఈ అబద్ధపు ఆరోపణలపై శ్రీ రామమూర్తిని మరికొందరిని అరెస్టు చేయడం కూడా జరిగిందని కమ్యూనిస్టుపార్టీ పేర్కొన్నది.

ఇది కేవలం కట్టుకథ అని, జరిగిన అల్లరితో కమ్యూనిస్టుపార్టీకి ఎలాంటి సంబంధం లేదని ప్రకటిస్తూ, దేశాన్ని నియంత్రత్వ పీడన మార్గాన్ని పట్టించేందుకు జనసంఘం, స్వతంత్రపార్టీలు చేస్తున్న కుట్రలో నిండికోటి సంబంధం పెట్టుకున్నట్లు అయ్యాడు అందరికీ తేటతెల్లమైనదని పుంటుందని సచివాలయం విమర్శించింది.

రాష్ట్రంలో అరాచకస్థితిని ఎదుర్కోడానికేరంగంలోదిగాను

పర్చూరు సభలో సంజీవరెడ్డి స్పష్టీకరణ: బ్రహ్మానందరెడ్డి, ఇందిరాగాంధీల నాయకత్వం తీరుతెన్నులపై తీవ్ర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) పర్చూరు, జనవరి 20: 1953లో ఆంధ్రరాష్ట్రావతరణం తరువాత తాత్కాలికాధికారంలో ఉండిగా పోలీసు కాల్పులు కాదు సరికదా లాఠీచార్జీ అయినా జరవలేదనీ ఇప్పుడు రాష్ట్రంలో అరాచక చర్యలు దౌర్జన్యకాండ విలయ తాండవం చేస్తున్నాయని ఆ పరిస్థితి ఎలామారిందో అర్థంకావడంలేదని దీన్ని ఎదుర్కొనడానికే తాను వచ్చానని కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ వక్కాణించారు.

దుర్మార్గానికి భయపడవద్దని పిరికితనం పనికిరాదని ధైర్యతో దుర్మార్గాన్ని ఎదుర్కోవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీమతి ఉ. ఇందిర అధ్యక్షత వహించారు. శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:—రాష్ట్రానికి రావడంలో 5, 6 ఏళ్లు ఉదాసీనంగానే ఉన్నాను. ఏదో జరిగిపోతుందిగదా అనుకున్నాను. ఢిల్లీలో పరిస్థితులుకూడాతారుమారయ్యాయి. గ్రామాలలో తగాదాలు వస్తే సర్దుబాటులేవి. ఇప్పుడు ఢిల్లీలోని తగవులు వచ్చాయి. వాటిని సరిదిద్దేవారు ఎవరూలేరు. ప్రధాన మంత్రి ముండి నైతికబలం పార్టీలో రాజీ జరుగలేదు. ఆమె చెప్పినట్లు వింటేనే రాజీ అంటుంది. మహాత్మాగాంధీగారు కూడా ఇతరుల పంపోపాటించేవారు. కనీసం పనిచేయాలనే దోరణి ప్రధానిలో పోయింది. ప్రజాస్వామ్యంలో మనో నలుగురు ఐదుగురు ఎం. ఎల్. ఏ లకు పర్మిట్లు ఇచ్చి వారి అండదండలు పొందగం బలంకాదు. నిర్మాణాత్మక కార్యక్రమాలు చేయడం వల్లనే బలం ఉంటుంది.

ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు ప్రజలను దేహితాన్ని మరచిపోయి వ్యక్తిగతస్థాయి తెచ్చుకోడానికి ప్రయత్నం చేయడం అన్నదాయకం. నేను అన్ని ఉన్నత పదవులు అలంకరించాను. ఇప్పుడు ఏదని కోసం పర్యటించడం లేదు. దేశం ప్రమాదకర పరిస్థితులలో పయనిస్తోంది. ఈ ప్రమాదస్థితి గురించి హెచ్చరించవలసిన బాధ్యత సీనియర్ కాంగ్రెస్ నాయకుడుగా నాపై ఉంది.

ఇప్పుడు మంత్రులకంటే ఏజెంట్లు ఎక్కువగా తయారైనారు. వీరిత జిల్లాలలో ఎక్కువ ప్రమాదంగా ఉంది. తాము ముఖ్యమంత్రిగా ఉండగా పర్మిట్లకోసం వచ్చేవారిని చేరనిచ్చేవాళ్లేకాదు. వీరిని అరికట్టకపోతే వారి సంఖ్య పెరిగి పోతుంది. శరీరంలో ఒక గోరుపోతే శరీరం విలువ పోదు. కాంగ్రెసు నుంచి చాలా గొప్పవాళ్లు బయటికి పోయారు కాని కాంగ్రెస్ పార్టీ పోలేదు.

ఇది జగన్నాథ రథం. ఇందిరాగాంధి పోయినా ఇది కాంగ్రెసే. వ్యక్తులు నిమిత్త మాత్రులు కాంగ్రెసేరంటే తాను గొప్పదానని అని శ్రీమతి గాంధి భావించింది. మహాత్మాగాంధి కాంగ్రెస్‌లో పోలిస్తే తాను అల్పుణ్ణి అని భావించగా ఇందిరాగాంధి విరుద్ధంగా భావించడం శోచనీయం. కమ్యూనిస్టులు ఇతర రాజకీయ పార్టీలు దయా ధర్మంతో ఆమె పరిపాలన చేస్తోంది. దేశాన్ని కమ్యూనిస్టు మయంచేయకుండా తప్పించాలని మహాత్మాగాంధి జవహర్‌లాల్‌నెహ్రూ పాటుపడితే ఆమె కమ్యూనిస్టుల పాయం పాడుచేస్తోంది. ఇతర దేశాలకు లాభదాయకంగా చేయాలని భావిస్తోంది. ఇప్పుడు ఆమెకు తెలిసివస్తుంది. ప్రధాన మంత్రి పదవిపై వ్యామోహం కొద్దీ ఇన్ని వ్యవహరిస్తారా. రాష్ట్రపతిఎన్నికలో ఆమెనాకు వ్యతిరేకంగా పని చేసినా నాకు కోపం లేదు. చేసిన తప్పు ఒప్పుకుని గొప్పతనం ఆమెలో లేదు. ఆమె అహంకారం పెరిగిపోయింది. అహంకారాన్ని ప్రజలపై రుద్దకూడదు. ప్రజలు ఈ దుర్మార్గాన్ని అహంకారాన్ని విరుగుడుగా ఎదిరించాలి. ఈ సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి ప్రజలు ఎడ్లబండ్లతో 5 వేల మందికి పైగా పోలైనారు.

తరువాత పంచాయితీ సమితి అధ్యక్షుడుగా పనిచేసిన నారాయణస్వామి సంజీవరెడ్డికిస్వాగత పత్రం సమర్పిస్తూ ఆంధ్ర తెలంగాణాల ఐక్యత తిరిగి సామరస్యం పెంపొందించడానికి సమైక్యతనే విజ్ఞప్తి చేశారు.

ఆ సంతర్పూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. చిదంబరరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థలో స్వార్థపరులు దేశ భక్తులు రెండు వర్గాలు చీలి పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టడం తమ పర్యటన ఉద్దేశ్యం కాదని దేశభక్తిప్రపూరితంగా చేసే కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయడమే తమ పర్యటన ఉద్దేశ్యమనిఅన్నారు.

— — ౦ — —

అధికారంలో ఉన్న వారి అవినీతి

సంజీవరెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

పొన్నూరు, జనవరి 20: అధికారంలో ఉన్నవారు అక్రమ పద్ధతులు, అవినీతి అవలంబిస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీ అప్రతిష్ఠకలిగిందని కాంగ్రెస్ అగ్ర నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ జరిగిన సభలో నిశితంగా విమర్శించారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ తుపాకులతో, లాఠీలతో ఎంతో కాలం అధికారం నిల్వదని హెచ్

(మిగతా 3 వ పేజీలో)

రాజ్యాంగవిచ్ఛిత్తికి మార్క్సిస్టులయత్నం

డాంగే విమర్శ: ఈ పార్టీ నిర్కృష్టమైన 'టెర్రరిస్టుముఠా' చేతిలో పడినదనిఖండన

నాగపూర్, జనవరి 20: మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ 'నిర్కృష్టమైన టెర్రరిస్టు ముఠా' చేతిలో పడినదని ఉతివాద కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎ. డాంగే ఖండించారు.

నిన్న ఇక్కడ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో డాంగే మాట్లాడుతూ, పంజాబ్‌లో మధ్యంతరం వస్తుందంటే మార్క్సిస్టు పార్టీ పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వంలో పెత్తనమ్ము చైనా అనుసరిస్తూ ప్రతి పార్టీతోను కైరం తెచ్చుకుంటున్నదని, తన మద్దతు లేకపోతే ప్రభుత్వం పడి పోగలదన్న బెదరింపు ధోరణిలో అది వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

మార్క్సిస్టుపార్టీ, పెట్టుబడి దారుల ముందు తన బలహీనతను ప్రదర్శిస్తున్నదని భారత రాజ్యాంగాన్ని నాశనం చేయాలని మార్క్సిస్టులు ప్రయత్నిస్తున్నారని, కొంగ రాజ్యాంగంలో పెట్టుబడిదారులకు అనుకూలముగా వున్న అంశాలను తొలగించాలని తమ పార్టీ కోరుతున్నదని డాంగే పేర్కొన్నారు.

వ్యక్తిగత ఆస్తి కలిగి వుండడానికి గ్యారంటీ ఇస్తున్న ప్రాథమిక హక్కులకు సంబంధించి రాజ్యాంగంలో వున్న అంశాలను తొలగించాలని అన్నారు.

కాంగ్రెసు పార్టీ పేరుతో వున్న పెట్టుబడి దారి వర్గంలో వీరిక వస్తుందని తమ పార్టీ చాలకాలం క్రితమే చెప్పిన దోషం ఈ నాడు నిజమైనందున మనవంటి కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రజలు ఆశతో వున్నారని ఆయన అన్నారు.

అధికార లో వున్న కొత్త కాంగ్రెసుపార్టీ ఇంకా పెట్టుబడిదారుల ప్రాబల్యం క్రిందనే వున్నదని తాను భావిస్తున్నానన్నారు.

— — ౦ — —

షిల్లాంగ్, జనవరి 20: అస్సాం కాంగ్రెస్ శాసనసభాపక్షం ఉపనాయకుడు, రెవిన్యూ మంత్రి శ్రీ మహేంద్రమోహన్ చౌదరి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానాన్ని పురస్కరించుకుని సమావేశంకుగాను నేడిచ్చట నుంచి బయలుదేరి వెళ్లారు.

దారిద్ర్యాన్ని నిర్మూలించకపోతే హింసాత్మక విప్లవం తప్పదు

ప్రధాని హెచ్చరిక: ఏమంత్రివర్గాన్ని పడగొట్టే ఉద్దేశం లేదని వివరణ

పాల్గార్, (మహారాష్ట్ర), జనవరి 20: దారిద్ర్యం నిర్మూలనకు తగిన పద్ధతులలో చర్యలను తీసికొనకపోతే, దేశంలో హింసాత్మక విప్లవం రాగలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి ఇక్కడ బహిరంగ సభలో హెచ్చరించారు.

కాని దారిద్ర్యాన్ని గూడి దూరా తొలగించలేమని, అందుకు చాలా కాలం పడుతుందనీ ఆమె అన్నారు. ఈ లక్ష్య సాధనకు సోషలిజం వైపు పురోగమించడంలో ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమన్నారు.

ఈ సందర్భంగా కొత్త కాంగ్రెసు బొంబాయి మహాసభ ఆమోదించిన ఆర్థిక తీర్మానాన్ని ప్రధాని ప్రస్తావించి, దేశం నుంచి దారిద్ర్యాన్ని పారద్రోలడానికి ఈ నిర్ణయం సరియైనదన్నారు.

తారాపూర్ నుంచి శ్రీమతి గాంధి హెలికాప్టర్‌లో ఇక్కడికి వచ్చారు. బహిరంగ సభ జరిగిన ఆర్యన్ హైస్కూల్ ఆవరణలో హెలికాప్టర్ దిగగానే ప్రజలు 'ఇందిరాగాంధిజిందాబాద్' అని నినాదాలు చేశారు.

తారాపూర్‌లోఅణువిద్యుత్‌కేంద్రం15కిలోమీటర్ల దూరంలో ఉన్నా, దానివలనలోని ప్రజలు భీదవారేనని, వారు అనేక చిక్కులను ఎదుర్కొంటున్నారని, దేశంలోని పలు ప్రాంతాలలోని ప్రజలు లుండే పరిస్థితిలో ఉన్నారని ప్రధాని అన్నారు. అనేక కార్యక్రమాల ద్వారా దేశం ఎంతో అభివృద్ధిని సాధించినది కాని ఫలితాలు యింత వరకు భీదవారికి అందలేదన్నారు.

ఏ విధంగా ముందుకు పోవాలి అనే విషయంపై మనమంతా కలిసి కట్టుగా ఆలోచించుకోవలసిన సమయం వచ్చిందనీ, కొద్ది మంది నాయకత్వం పనిచేసి, ఇతరులంతా వారిని అనుసరించే రోజులు పోయాయనీ ఆమె అన్నారు.

ప్రాంతీయ తత్వం వంటి ఆలోచనలను వదలి, జాతీయ దృక్పథంతో వ్యవహరించవలసినదిగా ప్రజలను ఆమె కోరారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో తాము పర్యటిస్తుండగా, తమకు అన్యాయం జరిగినట్లు పలు రాష్ట్రాలు వీర్యాదులు చేశాయన్నారు.

ఏ మంత్రి వర్గాన్ని పడగొట్టడం గాని ఎవరినీ విమర్శించడంగాని, తమ ఉద్దేశం కాదనీ ఇందుకు వ్యక్తి లేదనీ ఆమె అన్నారు.

పట్టణ ఆస్తులపై పరిమితి విధించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా కొంత మంది ప్రచారం చేస్తున్నారంటూ, ధనిక వీదలకు మధ్య గల అంతరాన్ని తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. పేదలకు చెందిన భూములను స్వాధీనం చేసికోవడం జరగదనీ, అధిక ఆస్తుల సంపాదనపై పరిమితిని ప్రభుత్వం విధించ దలచిందనీ ఆమె అన్నారు.

చండీఘర్‌పై కేంద్ర నిర్ణయం

22 న బహుశా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20: కేంద్రప్రభుత్వం చండీఘర్ సమస్యపై తన అభిప్రాయాన్ని 22వ తేదీన బయటపెట్టవచ్చునని తెలుస్తున్నది.

కేంద్రమంత్రివర్గం ఆలోచన సమావేశం కానున్నందున ఇలా భావించడానికి అవకాశం కలుగుతున్నది.

అయితే చండీఘర్ సమస్య ఈ సమావేశంలో చర్చనీయాంశం కానప్పటికీ చర్చకు రావచ్చునట.

ఫిబ్రవరి 20వ ప్రారంభంలోపార్లమెంటు బడ్జెట్టు సమావేశాలలోగాని చండీఘర్‌పై తన నిర్ణయం ప్రకటించగలనని కేంద్రం ఇటీవలే పత్రం చేసింది.

చండీఘర్ భవిష్యత్తుపై కేంద్ర నిర్ణయం ప్రకటించినప్పుడు, శాంతిభద్రతల రక్షణకు సమర్థమైన చర్యలను చండీఘర్ నిర్వాహకులు తీసుకున్నారు. చీఫ్‌కమిషనర్ శ్రీ బి. పి. బాగానేడి విలేకరులకు వివరించారు. ఇక్కడ చిక్కులు ఏర్పడవని, అయితే తాము తగిన జాగ్రత్తపడుతున్నామన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడు విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర పోలీసుదళాల సంచలనంవల్ల రాష్ట్రంలో అనవసరంగా ఉద్రిక్తపరిస్థితి ఏర్పడిందన్నారు.

చండీఘర్‌పై పంజాబ్‌కు వ్యతిరేక నిర్ణయం కేంద్రం భోజేయగలదన్న అభిప్రాయాన్ని ఈ చర్యద్వారా పంజాబీలలో కేంద్రం కలిగిస్తున్నదని కూడా ముఖ్యమంత్రి ఆలోచించారు.



20వ తేదీ ఉదయం గుంటూరులో జరిగిన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ ఆర్. కె. రెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం ఈ చిత్రంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, పి. సి. సి. అధ్యక్షులు గురుమూర్తి, ఇతర మంత్రులు ప్రముఖులు వున్నారు.

హెచ్ ఎమ్‌టి

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

హైదరాబాదు పట్టణం పై యూనిట్‌కు భరత పౌరులు ఈ క్రింది వుద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I ఇంజినీర్సు

జీతంస్కేలు : రు. 700-40-1100-50-1250

అర్హతలు : మెకానికల్ ఇంజినీరింగులో యూనివర్సిటీ డిగ్రీ

అనుభవము: —యుంత్ర పరికరముల తయారీ సంస్థ లేదా తత్సంబంధమైన పరిశ్రమలో 7 సంవత్సరముల అనుభవము. ఇందులో 5 సంవత్సరముల కాలము ఆయా ఉద్యోగములకు సంబంధించిన రంగములో బాధ్యతాయుతమైన పోదాలో పనిచేసి యుండవలెను.

ప్రాధాన్యత : ఒక డిపార్టుమెంటును నిర్వహించి, కంట్రోల్ చేయగల్గడము, అవసరమైన విధానములను, పద్ధతులను అవలంభించ గలిగిన పేర్పు.

వయోపరిమితి : 40 సంవత్సరములు.

I ఎ. ప్రొడక్షన్ ఇంజినీరు

మాన్యుఫాక్చరింగ్, ప్లానింగ్, ప్రొడక్షన్ కంట్రోల్, పాక్ మేనేజిమెంట్లలో ప్రత్యేక అనుభవము వుండవలెను.

I. బి. ప్రోగ్రెస్ ఇంజినీరు

ప్రొడక్షన్ ప్లానింగ్ & కంట్రోల్, షెడ్యూలింగ్, వెపన్ లోడింగ్ & ఫోలో - అప్‌లో ప్రత్యేక అనుభవముండవలెను.

ప్రొడక్షన్ ప్లానింగ్ జాబ్ కంట్రోలులో మెకనైజాదు/కంప్యూటరైజాడు విధానములో అనుభవము వున్న వారికి ప్రాధాన్యత గలదు.

I. సి. ప్లానింగ్ ఇంజినీరు

ప్రొసెస్ ప్లానింగు, వర్క్ స్టడీ రేట్‌ఫిక్సింగులో ప్రత్యేక అనుభవము ఉండవలెను.

I. డి మెటీరియల్స్ ఇంజినీరు

మెటీరియల్ ప్లానింగ్ మరియు ప్రొక్యూరింగ్‌లో ప్రత్యేక అనుభవము, ప్రొక్యుర్మెంటు కార్యక్రమములను కొనుగోలుబడ్జెట్లు తయారు చేయడం, మెటీరియల్స్ భద్రపర్చడంలో ఆధునాతన విధానములు, ఇన్‌వెంటరీ కంట్రోలులో ప్రత్యేక అనుభవము వుండవలెను.

ఇన్వెంటరీప్లానింగు మరియు కంట్రోలువంటు మెకనైజాడ్/కంప్యూటరైజాడు విధానములో అనుభవమున్న వారికి ప్రాధాన్యత గలదు. యుంత్ర పరికరముల తయారీకి అవసరమైన మెటీరియల్స్ ప్రొక్యూర్‌మెంటు పద్ధతులలో మంచి పరిజ్ఞానము వుండవలెను.

II. జూనియర్ ఇంజినీర్

జీతం స్కేలు : రు. 500-30-860.

అర్హతలు : మెకానికల్ ఇంజినీరింగులో యూనివర్సిటీ డిగ్రీ.

అనుభవము : కర్మాగార పుద్యోగములకు ఎదురుగా 7 లేదా విధంగా ఆయా రంగములలో 5 సంవత్సరముల అనుభవము. ఇందులో మూడు సంవత్సరాలు అనుభవము వున్న వారు కూడా పనిచేయవలెను.

ఆయా శాఖలను నిర్వహించడము, కంట్రోల్ చేయడములో అవసరమైన పద్ధతులు, విధానములలో మంచి పరిజ్ఞానము వుండుట మిక్కిలి అవసరము.

వయోపరిమితి : 35 సంవత్సరములు.

II. ఎ. జూనియర్ ఇంజినీర్ (టూల్ డిజైన్)

యుంత్రపరికరముల తయారీకి అవసరమైన టూల్సు డిస్ట్రక్చర్స్ డిజైన్ చేయుడములోనూ, యుంత్ర పరికరములపై స్పెషల్ కాంపెనెంట్సు తయారు చేయుడంలోనూ, ప్రత్యేక అనుభవము. స్టాండర్డు టూల్సు, టూల్ స్పెసిఫికేషన్స్, టూల్ ప్లానింగ్, ఎస్టిమేషన్ అండ్ మాన్యు ఫాక్చరింగ్‌లో మంచి పరిజ్ఞానము వుండవలెను.

II. బి. జూనియర్ యింజినీర్ (పేల్చు)

కస్టమర్ స్పెసిఫికేషన్లు ప్రకారము స్పెషల్ మెషీన్ టూల్సు డిజైను చేయడంలో ప్రత్యేక అనుభవము

మెథడ్స్ ఇంజినీరింగు, ఎస్టిమేషన్, మెటీరియల్ స్పెసిఫికేషన్స్‌లో మంచి పరిజ్ఞానము, వున్న పక్షంగ్రేతో సమర్థవంతంగా నిర్వహించుకొనగల్గడము, పేల్చులో చురుకుదనము, యుంత్ర పరికరముల మెయింటెనెన్సులోనూ, వర్కిషాపుగేట్‌లో అనుభవము వున్నవారికి ప్రత్యేక వెయిటేజి ఉండును.

II సి పోర్కుమన్ (ప్రోగ్రెస్)

మెషీన్ టూల్ శేక తత్సంబంధమైన పరిశ్రమలలోని ప్రొడక్షన్, షెడ్యూలింగ్, మెషీన్ లోడింగ్, మరియు ప్రోగ్రెస్ కంట్రోలులో ప్రత్యేక అనుభవము.

II. డి. ఫోర్కుమన్ (టూల్ స్టోర్సు)

(ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా కలిగియుండి, 3 సంవత్సరములఅనుభవమువున్నవారుకూడావరిశీలించబడుదురు.

మోటారు వాహనముల (కనీసము 50) రాకపోకలు, ఆదరేషన్, మెయింటెనెన్సులలో ప్రత్యేకఅనుభవము, వివిధతయారీలకు చెందిన కార్లు,ట్రక్కులు, బస్సుల వగైరాల స్పేరు పార్టుల మెయింటెనెన్సు మరియు అప్పుడుప్పుడు చేయవలసిన జాబ్‌వర్కింగిలో మంచి పరిజ్ఞానము. కూలింగ్ సిస్టమ్, ఇంజిన్ టెస్టింగ్, విడిభాగములు స్పేరింగ్ మరియు కంట్రోలు. బండ్ల నిర్వహణము కంట్రోలు చేయడం,వ్యాయం సంబంధమైన, చక్కబడ్డదైన వివరములు నిర్వహించ కొనగలగడము డిపార్టుమెంటు నిర్వహణ మరియు కంట్రోలు చేయడం

గమనిక: —1. ప్రత్యేక అర్హత సామర్థ్యము ఉన్నవారి విజయములో వయస్సు, అర్హతల సంబంధమైన సడలించబడును

2. అసాధారణమైన అర్హతలు గలవారి విషయములో పెద్దపీఠం వేతనము అనుమతించెదరు.

3. కంపెనీ నిబంధనల మేరకు కరువు భత్యము, యితర ఆలవెన్సులు యివ్వబడును.

4. గవర్నమెంటు / క్వాజీగవర్నమెంటు /పబ్లిక్ రంగములలోని సంస్థలలో పుద్యోగులు తమపై అధికారుల ద్వారా దరఖాస్తులను పంపవలెను.

5. అన్ని అర్హతలు సమముగా వుండి షెడ్యూలు కులములు/షెడ్యూలు తెగల అభ్యర్థులకు, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలో రిజిస్టరు చేసుకొన్నవారికి ప్రాధాన్యత చూపబడును.

6. ఇంటర్వ్యూకు పిలిచిన వారికి కంపెనీ నిబంధనల ప్రకారము రానుపోను ప్రయాణ ఛార్జీలు చెల్లింపబడును.

7. ఎన్నికైన అభ్యర్థులు కంపెనీ కోరిన విధంగా భారతదేశంలో ఎక్కడైనను పని చేయవలసి యుండును.

8. ఏ విధంగా కాన్వాసింగ్ చేసినను అభ్యర్థి అనర్హుడుగా పరిగణించెదరు.

9. ఇంటర్వ్యూకు/ఇంటర్వ్యూకు ఎన్నికకాని అభ్యర్థులకు ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

కంపెనీ దరఖాస్తు ఫారం కోసం 15 రోజులలోగా ఈక్రింది చిరునామాకు వ్రాయవచ్చును.

ది చీఫ్ ఆఫ్ పర్సనల్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్, హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ లిమిటెడ్, హెచ్.ఎం.టి. హౌస్, బెంగుళూరు—31.

ఇందుకుగాను స్వంత చిరునామా వ్రాసిన 9" × 4" సైజు కవరును (35 పైసలు) స్టాంపులు అంటించి పంపవలెను. దీనితో పాటు IV తరగతి పుద్యోగము లకు రు. 7-50 II వ తరగతి పుద్యోగములకురు.5—00లు చెలువగల క్రాసెడ్ పోస్టల్ ఆర్డర్లను (షెడ్యూలు కులము / షెడ్యూలుతెగల అభ్యర్థులు ఇందులో ¼ చెలువకు) హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్, బెంగుళూరుకు చెల్లింపబడునట్లు జతపర్చి పంపవలెను. (ఈ డబ్బు తిరిగి యివ్వరు) పూర్తిచేసిన దరఖాస్తులను స్వీకరించుటకు ఆఖరు తేది 20-2-1970. No. BR/154

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

కావలెను

ప్రాంతాలవారి సేల్సు రెప్రెజెంటేటివ్ విజయవాడలో గల ఒక ప్రఖ్యాత సంస్థలో (ట్రావెలింగ్ సేల్సు రిప్రెజెంటేటివ్)కావలెను గలవు. విద్యుత్ ఉత్పత్తిరంగంలో కనీసం సంవత్సరం పనిచేసి వుండి యువకులైన ఆరోగ్యవంతులైన వ్యక్తులు దరఖాస్తులు బాక్సు నెం. 203 C/O ఆంధ్రపత్రిక, విజయవాడ—3 కు వెంటనే పంపవలెను.

రూ 10/- నెలసరి వాయిదాలపై పొందండి

రు. 300 విలువగల ఆల్ పర్పస్ స్టాండర్డ్ ట్రాన్సిస్టర్ (జపాన్ మాడల్) డబుల్ స్పీకర్, 3 బ్యాండ్, 8 ట్రాన్సిస్టర్ నైట్ లాంపు కూడా గలదానిని పొందండి. మీ ఆర్డరును ఇంగ్లీషులో వ్రాయండి.

Allied Trading Agencies (APM) P.B. 2123. Delhi—7.

ఏరుకో! కోరుకో!!

శ్రీ గిరిజా గైడ్సు

మన ఏరుకో!

'స్వాసి''ను కోరుకో

శ్రీ గిరిజా గైడ్సు

3, 4, 5 తరగతులకు

చాల మంచివి!

ప్రతి గైడునందు

అన్ని సబ్జక్టులు ఉంటాయి,

ప్రచురణ

శ్రీ గిరిజా వాణీ పబ్లిషర్సు

విజయవాడ-1

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

No. AIV(1) 529/58 Dt 15-1-70

టెండరు నోటీసు

సీలింగుఫాన్లు,ట్యూబులైటు ఫిట్టింగులు. వగైరా పనులు చేయుటకుగాను తేది 10—2—1970 సా. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారు స్వీకరించెదరు.

షెడ్యూలు, స్పెసిఫికేషన్లను, వాటి ఖరీదుకు రు. 4—00లు చెల్లించి, జరఖాస్తు మీద రిజిస్ట్రారు వద్దనుంచి పొందవచ్చును.

వి. నరసింగరావు,

అసిస్టెంటుకంట్రోలర్ అఫ్‌అకౌంట్సు,

యూనివర్సిటీ ఆఫీస్, వాల్తేరు.

ఏకెంట్లు కావలెను

జపాన్ ఆర్ట్ చీరలు, బెర్లిన్ నూటింగులు, కశ్మీర్ శాలువలు, కైలాన్ సాక్స్, టైలు, స్టైలిష్‌కస్టోమర్ వస్త్రాలకు చక్కని కమీషన్‌తో ఆర్డర్లు పంపి, నెలకు రు 575 సంపాదించండి. త్వరపడి వేడి పూర్తి సైజు నమూనాలకు వ్రాయండి.

BOMBAY AGENCIES, Kalyanpura, Delhi-6.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

తేది 1-4-1970 నుండి కొలుకు పేట స్టేషన్‌నందు పరకుల (ట్రాన్సిట్ మెంటు మరియు యితర హేండ్లింగ్ పనులు చేయు కంట్రాక్టునకు నిర్ణీతఫారములో సీల్డు టెండర్లు తేది 20-2-1970 మధ్యాహ్నం 1 గంటవరకు ఆందుకొనబడి, అదేదినము సా. 4 గంటలకు టెండర్లు తెరువబడును. అవసరమని తోచినయెడల, టెండర్లు పోజరుకావచ్చును.

టెండర్లు నిర్ణీతఫారములో దాఖలుచేయవలెను. సదరు టెండర్లను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సదరన్ రైల్వే ఎస్.ఎ.ఇ అనెక్సు, మద్రాసు—3 వారి నుండి దరఖాస్తు చేసి పొందవచ్చును. సదరు దరఖాస్తునకు టెండరుఫారముల ఖరీదు క్రింద రు. 10—30 చెల్లించి పొందిన రశీదును జతపర్చి పంపవలెను. ఈ డబ్బు యే స్థితిలో కూడా తిరుగుబడరాదు.

ప్రతి టెండరులోకూడా ప్రారంభపు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 800/— [ఎనిమిది వందల రూపాయలు మాత్రం] మరియు ఈ. 3200 [మూడువేల రెండు వందల రూపాయలు మాత్రము] ఎడ్వాన్సు మనీ చెల్లించవలెను.

అతుకనిక యితర వివరములకు, టెండరు ఫారములో పంపబడు, టెండరు సాధారణ నిబంధనల బుక్ చూడగోరదగినది.

మద్రాసు—3, తే.17-1-70 | డి వి జనల్ సూపరింటెండెంటు.

తెలంగాణ సమస్యపై రౌండ్‌టేబుల్ చర్చలు

— శ్రీ సంజీవరెడ్డి సూచన

విజయవాడ, జనవరి 20:

తెలంగాణా సమస్యపై రౌండ్‌టేబిల్ చర్చలు జరపాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో సూచించారు.

మధ్యంతర ఎన్నికలపై అభిప్రాయాన్ని గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, శ్రీమతి గాంధి మొదట్లో 100కి 95 మంది ప్రజలు తమ పక్షాన ఉన్నారని చెప్పారనీ, ఆ తర్వాత కాంగ్రెస్ సభలు చూసిన తర్వాత తమ ఆంచనా సరిగా భావించి, ఎన్నికలు వద్దని అంటున్నట్లు విన్నానని, అది ఎంతవరకు నిజమో తమకు తెలియదనీ అన్నారు. ఎన్నికలకు పోకుండా జరిగినన్నాళ్లు ప్రధానిగా ఉండాలనుకుంటున్న దన్నారు.

అయితే ఎన్నికలకు పోతే, తమపార్టికి ఇప్పటి కన్నా తక్కువసీట్లు రావన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ, సైనిక నియంతృత్వం వస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని సైనికులంతో కాపాడదామనుకుంటే, ఫాసిజం, కమ్యూనిజం లేదా సైనిక నియంతృత్వం తప్పదన్నారు.

తెలంగాణా సమస్య

తెలంగాణా సమస్యను గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, పోలీసుల తుపాకులతో ప్రజలను అదుపులో పెట్టలేరనీ, యీ సమస్యకు సంబంధించినవారితో రౌండ్ టేబుల్ చర్చలు జరపాలనీ అయన చెప్పారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు తర్వాత - 1953 నుంచి 60 వరకు పోలీసు కాల్పులు గాని, లాఠీఛార్జీగాని జరపకుండా తాము బయటికి పోవడం అర్థపక్షంగా భావిస్తున్నామన్నారు. తుక్కుఫ్యాక్టరీకోసం జరిగిన ఆందోళనను ప్రస్తావించి, ఆందోళనలో 35 మంది వరకు చనిపోయారుగాని, తుక్కుఫ్యాక్టరు కక్కడ అంగుళమైనా ముందుకు జరిగిందా అని అడిగారు. ఆ ఆందోళనను ప్రోత్సహించినవారు అధికారంలో బాగానే ఉన్నారన్నారు.

గత సంవత్సరం మార్చి నెలలో శ్రీ చెన్నారెడ్డి ఢిల్లీలో ఉన్నప్పుడు ఆయనను పిలిపిస్తానని, ఆయనతో మా ఫ్లైటులో చెప్పినా తమ మాట నిలబెడ్డారు.

తమపార్టి మంత్రివర్గంలో చేరుతుందా అని ప్రశ్నించగా, ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను కాపాడడానికి కాంగ్రెస్‌ను వదిలి వస్తాం చేయడమే తమ లక్ష్యంకాని, మంత్రి వర్గంలో చేరడం కాదన్నారు. శ్రీమతిగాంధి మంత్రివర్గంలో చేరడం ఆప్రస్తుతం అని, అందులో చేరడానికి శ్రీ కామరాజు ఆంగీకరించి లేదన్నారు.

శ్రీ నెహ్రూను ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించగా, ఆయన చిత్తశుద్ధిని ఎవ్వరూ కాదనలేదనీ, ఆయన చాలా గొప్పవారనీ అన్నారు. ఆర్థికవిషయాలలో తప్పులపాలవల్ల, ఫారిన్‌కలో తప్పులవల్ల కన్ని తప్పులు జరిగాయనీ, ఆ తప్పులను సరిచేస్తుడం మాత్రమే జరిగిందనీ అయన చిత్తశుద్ధిని ప్రతిపక్షాలవారు కూడా శంకించలేదనీ చెప్పారు.

క్లబ్‌అధ్యక్షుడు శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పూర్ణచంద్రరావు స్వాగతం చెప్పారు.

---:o:---

పరిణామాధులకు ఆంధ్రలో పునరావాసం

జి. సంజీవరెడ్డి వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 20 : టూర్పు పాకిస్తాన్ బర్మాల నుంచి వచ్చిన శరణార్థుల పునరావాసం నిమిత్తం నెలకొల్పబడిన పునరావాసశిబిరాల్లో జరిగిన ముఖ్యమైన సమావేశంలో పాల్గొన్నారని రాష్ట్ర కార్మిక పునరావాసశాఖ మంత్రి శ్రీజి సంజీవరెడ్డి నెల్లూరు యిక్కడకు తిరిగివచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అయిన ఆ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న కర్మాగారాన్ని అభివృద్ధి చేసి నుమారు అరువందల బర్మా శరణార్థి కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు 25 లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా తాము కోరామని అయన తెలిపారు. ఈ పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 25 వేల ఎకరాల భూమిని ఉచితంగా యివ్వగలదని కూడా తాము తెలియజేశామని అయనన్నారు.

ఉన్నతస్థాయిలో సంప్రతించి ఈ పథకాన్ని ఖరారు చేసేందుకు త్వరలో న్యూఢిల్లీలో మరొక సమావేశం కావలని బోర్డు నిర్ణయించిందని అయన తెలిపారు.

బర్మానుంచి వచ్చినవారికి ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు చొప్పునగాక 5 వేల రూపాయల చొప్పున యివ్వాలని కూడా తమ ప్రతిపాదించామని మంత్రి చెప్పుకొంటారు.

బర్మా శరణార్థుల పునరావాసం నిమిత్తం లలితాబాద్ జిల్లాలోని ఒక గ్రామంవద్ద సమ్యు ఎకరాలు కేటాయించడానికి కూడా రాష్ట్రప్రభుత్వం తెలిపినదని యిప్పుడు యిక్కడ జరిగిందని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ఎర్రవగువద్ద చిన్నదాం పట్టి అక్కడ సాగునీటిపారుదలకు మెరుగుపర్చడానికి అక్కడి కోట్లను అభివృద్ధి చేయడానికి బర్మానుంచి కొత్తగావచ్చిన శరణార్థులకు భూతియివ్వడానికి కూడా రాష్ట్రప్రభుత్వం అంగీకరించిందని అయన చెప్పారు.

సజీవ ప్రజాస్వామ్యానికి కృషి

నెల్లూరు సభలో శ్రీ గురుమూర్తి విజ్ఞప్తి

వ్యక్తిగత విశేషిణి

నెల్లూరు, జనవరి 20 : దేశాన్ని లాంచనప్రాయమైన ప్రజాస్వామ్యంగా కాక సజీవ ప్రజాస్వామ్య దేశంగా రూపొందించుటకు నడవలసి వుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో విజ్ఞప్తి చేశారు

అయిన తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:—

దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నిజానికి స్వాతంత్ర్యం ఒక్కటే లక్ష్యం. సోషలిజం నిర్వచనములో ఒక పార్టికి మరొక పార్టికి తేడా ఉంటుంది. అయితే ఏ పార్టికైనా అచితమైన లక్ష్యాలు, ఆర్థికసామాజిక విధానం ముఖ్యం. వీటిని అమలులో పెట్టేది కార్యకర్తలే.

కార్యకర్తలకు సమన్వయం, క్రమశిక్షణ ముఖ్యం. ఇవుడు పార్టీలో చిక్కు వచ్చింది. దేశంలో గుత్తస్వామ్యం గట్టిగా వేళ్లూనింది. అందు చేత మనం కేరళ, మద్రాసు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో విఫలమైనాం.

లౌకిక తత్వ వాదులమైన మనం, అలాంటి సంఘాలకు పాల్పడుతూ నివ్వాలి. లేకపోతే ప్రజాస్వామ్యం విఫలమవుతుంది. గత 23 ఏళ్లలో మనం ఏదో కొంత సాధించాం. అయితే ఆ సాధించిన దానివల్ల ప్రయోజనం పొందినవారు దేశంలో 75 శాతం మాత్రమే. వాళ్లంతా మొనాపలిస్టులు.

సమ్యవాదంలోనే మనం కృషి చేయాలి. మొదట ఇన్సూరెన్సు తర్వాత బ్యాంకులను జాతీయం చేశాము. ఇవుడు సాధించవలసిన అభివృద్ధి అంతకూడా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బాధ్యులు.

పారిజనమైన శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇవుడు మన పార్టి అధ్యక్షులు, సమాజ న్యాయమే మన పార్టి ప్రధాన లక్ష్యం. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 20 నిళ్ల క్రితం హైదరాబాద్ స్టేట్‌లో ఉండి ఉంటే బహుశా అక్కడ కమ్యూనిజం తలయెత్తి ఉండేది కాదేమోనని పిస్తుంది.

నెహ్రూ ఒక పెద్దమనిషి చెప్పిన అనీ, దాని క్రింద ఏ చెట్లు మొలవవు అని ఎస్.కె. పాటిల్ అన్నారు. ఇదివరలో మనం 5 నిళ్ల కొకసారి కళ్లు తెలుచుకొనవలసి వచ్చేది. ఇవుడు కాలం మారింది. దేశాన్ని లాంచనకు ప్రజాస్వామ్య దేశంగాకాక సజీవ ప్రజాస్వామ్య దేశంగా చేసేందుకు ప్రతి అణువూ చురుకుగా పనిచేయాలి'' అని అయన చెప్పారు.

మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు మాట్లాడుతూ, ప్రజలు కదిని ఎక్కించగలరనీ, అదే విధంగా తరికి ఎక్కించగలరని న్నారు.

అయిన ఇంకా ఇలా అన్నారు: ఇది ఆత్మ పరిశీలనకు సమయం. మొదట మనం సార్వత్రిక ఎన్నికలలో విజయవంతులమైనాము. సంతోషించాము. కాని, వాలుగవసారి జరిగిన జనరల్ ఎన్నికలు ఆశాభంగం కలిగించాయి.

కనుక, వాటికుల ముందుకు పోవాలి. ఇవుడు నేను దేశాని అంతా పరిశీలిస్తాని ఎవరైనా చెబితే ఎవ్వరూ నమ్మరు.

కొత్త కాంగ్రెసులో కమ్యూనిజంలేదు. నియంతృత్వం లేదు. కేవలం వివాదాలు ఎలాంటి ఫలితాలు సాధించలేవు. ప్రజల సంతో పార్టులు పెరుగుతున్నాయి. వాటిలో పాటు మనం సిద్ధాంతాలను, పార్టులను తీసుకువచ్చాము.

వాంఛిత పార్టుల సాధనకు ప్రజాస్వామ్యము, సమ్యవాదము, లౌకిక తత్వము ప్రతిపదికలు మన శక్తివైనే ఆధారపడి మన సమస్యలను పరిష్కరించుకొనడానికి మనం ప్రయత్నించాలి.

అంతకుముందు మంత్రి అనెం సంజీవరెడ్డి స్వాగతం చెబుతూ ఇలా అన్నారు: ఫరీదాబాద్ కాంగ్రెసు సమావేశం సాగి పోయింది. బెంగుళూరు సమావేశంలో ఒక విధమైన వ్యతిరేక భావం ఏర్పడిపోయింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయాన్ని పసిగట్టి ప్రతి కాముక అభిప్రాయాలు రావలని కోరారు. ఢిల్లీలో బ్యాంకుల జాతీయీకరణ జరిగింది.

దశాంశ కార్యక్రమం అమలుజరుపబడాలి. బొంబాయిలో కాంగ్రెసు సమావేశ నిర్ణయంతప్పింది. పేదలకు భూములు పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేసినంతగా మరే రాష్ట్రం వేయలేదు.

కొత్త కాంగ్రెస్ కార్యక్రమానికి బొంబాయి సమావేశాలో ఇదివత్తైన రూపం కల్పించింది. చాలామంది కాంగ్రెస్‌వాదులు కొత్త కాంగ్రెసులో ఉన్నారు. సమన్వయ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సర్వాధికారాయకత్వం ఇస్తారని ఆశిస్తున్నారు' అని అయన చెప్పారు.

బెంగుళూరు, జనవరి 20 : మైసూరు రాష్ట్రసమితి కొత్త కాంగ్రెసుపార్టీ వాయకుడుగా మాజీముఖ్యమంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప నిన్న ఎన్నికయ్యారు. కొత్త కాంగ్రెసు సభ్యులు తొలి సభలో ప్రతిపక్షంలో కూర్చుంటారు.

తెలంగాణా సిబ్బంది ఫిరాదుల పరిష్కారం

ప్రభుత్వపు అదనపు ప్రధాన కార్యదర్శి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : రాష్ట్ర ప్రభుత్వపు అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. బాదర్ గతశుక్రవారంనాడు కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ అవతరణ కాలంలో సర్వీసు సమీకరణ, ప్రమోషన్లు, రిజర్వేషన్లు వివరయంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం, రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం తెలంగాణా సిబ్బందికి యిచ్చిన వివిధ హామీలను, తెలంగాణా సిబ్బందికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడు గైకొన్న చర్యలను వివరించారు.

తెలంగాణా సిబ్బంది విజ్ఞప్తైన కష్టనష్టాలను పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం యిచ్చిన ఆదేశాలను అమలు పర్చాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం గైకొన్నదని అయన తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం నిర్వాటుచేసిన ఉన్నతాధికార సంఘాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఫిర్యాదులన్నీ అధికారులు ఈ సంఘానికి తమ ఫిర్యాదులు నివేదించి వాటి పరిష్కారం కోరవలసినదని అయిన అన్నారు.

కరీంనగర్ కలెక్టర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యన్ అయనకు స్వాగతమిచ్చారు.

కొందరు అధికారులు నివేదించిన వ్యక్తిగత సమస్యలను అయిన ప్రశాంతంగా విని, తగు పరిష్కారాలను సూచించారు.

---:o:---

శాంతియుతంగా తెలంగాణా సమస్య పరిష్కారం

పి. వి. వీరారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 20 : దవర్జన్యాన్ని గురించి మా ఫ్లైటులో వ్యక్తులు తెలంగాణా, తెలంగాణా ప్రజల లక్ష్యాలకి గొప్ప అన్యాయం చేసినవారవుతున్నారని తెలంగాణా ప్రజాసమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. వీరారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

విచ్ఛిన్నకర స్వార్థపర రాజకీయవాదుల చేతుల్లో కీలుబొమ్మలై భారత పౌరులవలెనైన జీవితాలను కోల్పోవడానికి తెలంగాణా ప్రజలు సిద్ధంగా లేరని తమ అమ్మల విశ్వాసాన్ని ఇక ఎంతమాత్రం సహించలేరని అయిన స్పష్టం చేశారు.

తెలంగాణా యువజనులు, ప్రజల ముందున్న పరిష్కార మార్గం బాటిల్ పెట్టి ఒక శివుని, తెలంగాణా భవిష్య వ్యవస్థను, కొత్త యువతను వాయుకత్వాన్ని నిర్మించుకోగలిగింది యిరొక్కటేనని అయిన పేర్కొన్నారు.

తెలంగాణాలోని సామాన్య ప్రజానీకానికి ప్రజాస్వామ్యాలు కలిగించడానికి శక్తివంతమైన రాజకీయ సంస్థను నిర్మించడం అవసరమని, శ్రీ శ్రీధరరెడ్డి వాయుకత్వంగల ప్రజాసమితి యిందుకోసమే యీమధ్యకాలంలో కృషి చేస్తున్నదని అయిన తెలిపారు.

కొందరు వ్యక్తులు చేస్తున్న దవర్జన్యపూరిత వివాదాలకు ఎరకావలదని, తెలంగాణా సమస్యను అత్యంత శాంతియుత, ప్రజాస్వామిక పద్ధతిలో పరిష్కరించే విధానాన్ని అలోచించవలసిందని అయిన తెలంగాణా ప్రజలకు, యువతరానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాల కోర్కెకు సుఖాడియా సమ్మతి

శిక్షించబడినవారిని శిక్షించే ఆర్డినెన్సు రద్దుకు, కాల్పులపై న్యాయ విచారణకు

జైపూర్, జనవరి 20:

గంగానగర్ జిల్లాలో ఇటీవల పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని, భూమిశిస్తు చెల్లింపు నిరాకరించే వారిని శిక్షించడానికి అవకాశం కల్పిస్తూ జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలనీ కోరిన ప్రతిపక్షాల కోర్కెకు రాజస్థాన్ ప్రభుత్వం లొంగిపోయింది.

పోలీసు కాల్పులపై ప్రతిపాదించబడిన వెంటనే తీర్మానంపై శాసన సభ నిన్న జరుపుతున్నచర్చలో ముఖ్యమంత్రి సుఖాడియా లోక్యం చేసుకొని ప్రజాభిప్రాయానికి తాము తల ఒగ్గుతున్నామనీ, ప్రతిపక్షాల కోర్కెను అంగీకరిస్తామనీ చెప్పారు.

వాణిజ్య పంటలపై యిటీవలపెంచిన అభివృద్ధి పన్నును, సెస్సును చెల్లించకపోతే శిక్షించడానికి వీలు కల్పించే ఆర్డినెన్సును ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందనీ ఆర్డినెన్సు క్రింద అరెస్టు అయిన వారినందరినీ విడుదల చేస్తామనీ ముఖ్యమంత్రి చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా జైళ్లలో ఉన్నవారి సంఖ్య రెండు వేలకు పైగా ఉంది.

పోలీసు కాల్పులపై వ్యక్తం చేసిన జరపాలన్న ప్రతిపక్షం కోర్కెకు శ్రీ సుఖాడియా అంగీకరించారు. కాని పోలీసు అధికారులను నిస్సాయుధీ చేయడానికి సమ్మతించలేదు.

తన స్థానాన్ని పటిష్టం చేసికొనే లక్ష్యంతోనే ఎగా కాల్పులను ప్రభుత్వం జరిపిందని ప్రతిపక్ష జనసంఘ నాయకుడు శ్రీ భైరాన్‌సింగ్ షేకావత్ చేసిన ఆరోపణను శ్రీ సుఖాడియా ఖండించారు. కాల్పులను జరపడంవల్ల కలుగబడే లాభం కూడా తమకు తెలుసునని అయిన అన్నారు.

పనిరుగలను అభివృద్ధి చేయవలసిన భారంతో రాజస్థాన్ కాల్వ ప్రాంతంలోని భూములను పంచి పెట్టాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ, కాని అన్ని పార్టులవారు ఎగా పేరం పడ్డంటున్నారనీ, అందువల్ల ప్రజాకోర్టు ప్రాంతంలోని వ్యవసాయ భూములను పేరం చేయరాదని ఇప్పుడు ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ సుఖాడియా చెప్పారు.

సంజీవరెడ్డి సభపై రాళ్ళు

ఏడుగురు పార్లమెంట్ సభ్యుల ఖండన

మ్యాడిల్లి, జనవరి 20 : రాజమండ్రిలోని ఒక సభలో మాజీ సభాపతి శ

కమ్యూనిస్టు, డి.ఎం.కె.ల మద్దతుపైనే ఇందిర ప్రభుత్వం మనుగడ

విజయవాడ సభలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

విజయవాడ, జనవరి 20 :

కమ్యూనిస్టు, డి.ఎం.కె పార్టీల మీద ఆధారపడకపోతే శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం కొద్ది కాలం కూడా మనజాలదని ఆమె పదవిని నిలిపివరుసుకోటానికే ముస్లింలీగు, అకాలీదళ్ వంటి మతతత్వ పార్టీలను దగ్గరకు తీస్తున్నదని నిన్న సాయంత్రం యిక్కడి జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగ సభలో శ్రీ నీలం సంజీవరెడ్డి స్పష్టం చేశారు.

ప్రధాని సమ్యవాదం పట్టి బూటకమని, సమ్యవాద వివాదంలో ప్రజాస్వామ్య ముసుగుతో ఆమె దేశంలో నియంతృత్వాన్ని నెలకొల్పుతోందని, జాతీయ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటరెంటి వెంకటసుబ్బయ్య ఆరోపించారు. అధికారంలోవున్న కాంగ్రెసుకు శాసనసభ్యుల బలం వుంటే, కాంగ్రెసుసంస్థకు ప్రజాబలం అనంతంగా వుందని నిరూపించారు.

కాంగ్రెసు సంస్థకు ప్రజలు అన్నివిధాలా బాసటగా తమ పట్టబడ్డం చేయుటమేగాక అధ్యక్షత వహించిన కలకత్తా డి. ఎన్. రాజా విజ్ఞప్తి చేశారు.

మహాత్మాగాంధి నాయకత్వంలో నడిచిన ప్రజలు ఎక్కువ త్రమశిక్షణ అలవరచుకుని కాంగ్రెసు సంస్థకు అండదండలు చేకూర్చాలని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఉద్బోధించారు.

శ్రీ వేమూరి కూర్మయ్య స్వాగతం పలికారు. డా. టి. వి. ఎస్. చలపతిరావు కలకత్తా రాజును పరిచయం చేశారు.

పరిశ్రమల శ్రీయుతులు వేమూరి కూర్మయ్య, డా. టి. వి. ఎస్. చలపతిరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, నందా నారాయణప్ప, నార్ల వెంకటేశ్వరరావు, జి. పి. కొండయ్య, ప్రగడ కోటయ్య, కాదెర్ల భాస్కరరావు, డా. కె. బాబూరావు, పి. ప్రకాశరావు, శ్రీపురాలు అమ్మన్నరాజా, యర్లగడ్డ, డి. ఇందిర ప్రభృతులు ఆసీనులైనారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు స్వాగతం పలుకుతూ, యీ అపూర్వ ఉత్సాహం చూస్తుంటే ఎవరు ప్రజానాయకులో అర్థమైపోతోంది. అన్ని జబ్బులకు సంజీవినివంటి శ్రీ సంజీవరెడ్డి పట్ల ప్రజలు ప్రదర్శించిన శ్రద్ధాభక్తులు యువజనులు చేపట్టినకాంగ్రెసువుద్యమపు కృషికి ఎంత అండదండలు సమకూర్చగలవో అన్నారు.

కలకత్తా డి. ఎన్. రాజాను పరిచయంచేస్తూ, శ్రీ శ్రీ. సుభాష్‌చంద్రబోస్ అంతరంగిక వైద్యులన్నారు.

నా జీవితంలో ఎప్పుడో చూచి ఆనందించిన ఆనందం మళ్లీ యీనాడు కలిగింది. ఈ ఘనమైనదని చూస్తే ప్రజాస్వామ్యానికి భంగం కల్గకపోదని సమ్ముకం కలిగిస్తోంది. సమక సుభాష్ బోస్ ఆ చేసిన పర్యటన మరల యీరోజు జ్ఞప్తికి వస్తోంది. శ్రీ బోసు కాంగ్రెసునుండి రాజీనామా చేసినప్పుడు గాంధిజీ ఆయనకున్న పలుకుబడిని చూచి ఆశ్చర్యపడ్డారు. అలాగే ఏ పదవిలోలేని శ్రీ సంజీవరెడ్డి యీనాడు అంత ప్రజాదరం పొందుతున్నారు.

ఈనాడు కాంగ్రెసులో వచ్చిన చీలిక సిద్ధాంతాలమీదకాదు. వ్యక్తిగౌప్పతనం గురించి ఆదరం, అభిమానం ప్రదర్శించారు. శ్రీ సంజీవరెడ్డి చరిత్ర ఆంధ్ర చరిత్రతో పెనవేసుకుపోయింది. కొందరు రాళ్లురువ్వినంత మాత్రాన వారి గూండాతనాన్ని దాటుకున్నారు తప్ప ఆయన గొప్పతనానికి, గౌరవానికి ఏమాత్రం భంగం కాలేదు.

అధికారం కాంగ్రెసు మతంపేరిట తెలంగాణా ప్రభుత్వాల చెప్పుచేతుల్లోవున్న ప్రజాస్వామిక ముసుగు వేసుకుంటున్న పార్టీలలో చెలులు కల్పుతున్నాయి. కమ్యూనిస్టు, అకాలీదళ్, ముస్లింలీగ్ పార్టీల అభ్యర్థి శ్రీ గిరి. మామీద పడేదే దురాక్రమణలుమని, పదేపదే రెడియో ద్వారా, పత్రికలద్వారా ప్రకటనలద్వారా ప్రచారం చేసింది. కమ్యూనిస్టు, డి. ఎం. కె., అకాలీదళ్, ముస్లింలీగ్ పార్టీలతో భారత ప్రధాని చెలులు కలుపుతోంది.

కేరళలో, బీహారులో ప్రభుత్వ స్థాపనలో ఆమె జోక్యం కలిగించుకుంటోంది. ఇటువంటి పరిస్థితిని అంతమొందించాలి. కాంగ్రెసు ఎన్నికల వ్రణాళిక, విధానాలు, సిద్ధాంతాలు వున్నాయి. వాటిని అనుసరించవలసిన బాధ్యత ప్రభుత్వంది. ఎవరు అందుకు అడ్డంకవ్వగలరు? ఎవ్వరు అడ్డం రాలేదు. పంచ్రప్రాబల్యానికి, ప్రజాస్వామ్య విధ్వంసానికి మాత్రమే మేము అడ్డం వచ్చాము.

సామ్యవాదానికి మేము ఎప్పుడూ వ్యతిరేకించలేదు. దళసూత్ర వ్రణాళిక వుంది. సామ్యవాదమనుగుణ నియంతృత్వం నెలకొల్పటానికి ఎటువంటి మినహాయింపు వచ్చినా ఎదిరిస్తాం, ఎదిరించి తీరుతాం.

సంజీవరెడ్డి ప్రసంగం

ఆరేళ్లు అయింది మీ దర్శనం చేసుకొని, మూడునంవత్సరాలయింది నేను రాజకీయ ఉపన్యాసం చేసి.

ఒకప్పుడు నామీద అంత అభిమానం చూపినవారు ఎందుకో ఇటుండు నాపై కోపం ప్రదర్శిస్తున్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి నేను, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తిరుపతిలో కలిశాం. భారత ప్రధాని పండిత నెహ్రూ అమరుడు జబ్బుగా ఉన్నాడు. నెహ్రూ అనంతరం భారతదేశం సంగతి ఏమిటో అని భారత దేశమే కాదు ప్రపంచమే చర్చిస్తోంది. అనేక సంవత్సరాలు కాంగ్రెసు సేవ చేసిన మాకు బాధ్యత లేదా. అందువల్ల కాంగ్రెసు అధ్యక్షులుగా మంచివాళ్ళని ఎన్నుకోవాలి అని నిశ్చయించుకున్నాం. శ్రీ లాల్‌బహదూర్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండాలని నిర్ణయించాం. కాని ఆయన సమర్థవంతమైన సైనికుడు. జవహర్‌లాల్ చెబితేకాని లాల్‌బహదూర్ ఉండేడు. జవహర్‌లాల్ అంగీకరించలేదు. లేదుండు ఇద్దరూ ప్రతినిధులు మాకు సిండికేటు అని పేరుపెట్టారు. తరువాత పదేపదే కలుసుకునే వాళ్లం.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయించాం. 1963లో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు అడిగాం. పండిత నెహ్రూ అంగీకరించాడు. సిండికేటు పుల్లీ కలిసింది. హైదరాబాద్‌లో పండిట్ నెహ్రూ అధ్యక్షతన జరిగింది. నేను చెప్పిన మాటలు ప్రజలే కాదు రాష్ట్రపతి అంధ్రదేశం వచ్చి నెహ్రూ అధ్యక్షతలో జరిగిన సభలో

గౌరవ పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. పుష్య శు : చతుర్దశి బుధ వారం

1970 సం. జనవరి 21 బుధవారం బుధ: చతుర్దశి: సా. 3.51, పునర్వసు: పూర్తి, వర్జ్యం : సా. 6.10 మొదలు 7.58 వరకు.

1970 సం. జనవరి 22 గురువారం గురు: పూర్ణిమ సా. 6.25, పుష్యమి: ప. 7.39 వర్జ్యం: సా. 4.40 మొదలు 6.28 వరకు,

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. పుష్య శు. చతుర్దశి బుధ వారం

అణువిద్యుత్ యుగారంభం

——:o:——

దేశంలో అణువిద్యుత్ యుగారంభం ప్రారంభమైనదని ప్రధానమంత్రి తారాపూరు కర్మాగారాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఈ కర్మాగారం నిర్మాణంతో దేశంలో తక్కిన రకాల తేజశ్శక్తులతో పాటు అణు తేజశ్శక్తి గూడా వినియోగంలోనికి వస్తూ ఉన్నందువల్లనూ, తక్కిన విద్యుచ్ఛక్తుల కన్నా, ఈ అణు విద్యుచ్ఛక్తి విశిష్టము, విపరీతము కావడం చేతనూ ఇప్పుడు దేశంలో అణుశక్తి యుగం ఆరంభమైనట్లు చెప్పడం ఉచితంగానే ఉంది.

దేశంలో తారాపూరు కర్మాగారం నిర్మాణం పూర్తిఅయింది. ఇప్పటికి కొంత కాలం నుంచి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఆ అణు విద్యుత్‌ను వాడకం చేసుకొంటూ గూడా ఉన్నాయి. ఇంకో అణువిద్యుత్ కర్మాగారం రాజస్థాన్‌లో నిర్మాణం అవుతోంది. మద్రాసు సమీపంలో కలపాకంవద్ద ఇంకో అటువంటి కర్మాగారం నిర్మాణానికి కృషి జరుగుతోంది. ఇవి అన్నీ పనిచేయడం మొదలు పెట్టినప్పుడు దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి సంబంధమైన విజ్ఞానం ఇంకా పెంపొంది, దేశమే స్వయంగా ఇంకా ఇటువంటి కర్మాగారాలను నిర్మించుకోగల స్థితిలోనికి పూర్తిగా వస్తుంది.

అయితే ఇక్కడ ప్రధానంగా గమనించవలసిన విషయం ఒకటి ఉంది. ఈ కర్మాగారాలన్నీ కేంద్ర రంగంలో నిర్మించబడుతున్నాయి వేరు వేరు రాష్ట్రాలలో నిర్మాణం చేయబడుతున్నాయి. ఆ కర్మాగారాలు నెలకొని ఉన్న రాష్ట్రాలు ఇతోధిక అభ్యున్నతికి దారి చేసేమాట నిజమే కాని, తదితర రాష్ట్రాల అభ్యున్నతికి ఈ పెట్టుబడులు ఎంతవరకు కలిసివస్తాయన్న విషయాన్ని గూడా ఇప్పట్ల చూచుకోవలసి ఉంది. ఇప్పుడు తారాపూరు కర్మాగారంలో ఉత్పత్తి అవుతున్న అణు విద్యుచ్ఛక్తిని మహారాష్ట్రము, గుజరాత్ రాష్ట్రాల మధ్య సమంగా పంచినట్లు చెప్పబడుతున్నది. అందువల్ల తక్కిన అణువిద్యుత్ కర్మాగారాల విషయంలో గూడా ముందుగానే ఇటువంటి పంపిణీ ఏర్పాట్లు చేయవలసి, తత్ సంబంధిత రాష్ట్రాలలో మనస్సంబంధమైన కలతలు తలత్రొక్కుండా చూడటము అవసరము. ముందుగానే గ్రహించడం యోగ్యంగా తోస్తుంది.

అసలు ఇటువంటి కర్మాగారాల నిర్మాణ కార్యక్రమాన్ని దేశంలో రాష్ట్రాల మధ్య అసమానతలు తొలగించడానికి వీలుగా అమలుపరచడం యోగ్యమై కనిపిస్తుంది. ఏ రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి లోపం అధికంగా ఉన్నదో, ఆ రాష్ట్రాలు అందుమూలంగా పరిశ్రమలు అభివృద్ధి చెందించుకొనే విషయంలో వెనుకబడి ఉంటున్నాయో, అటువంటి రాష్ట్రాలకు ఇటువంటి కేంద్ర రంగం పథకాలను కేటాయించడం సమసమాజ స్థాపన లక్ష్యానికి దోహదం చేస్తుంది. అంతేగాక, కేంద్ర రంగం పరిశ్రమల స్థాపన విషయానికి సంబంధించి చరిత్రను పరిశీలిస్తే దేశంలో రాష్ట్రాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో కనిపిస్తున్న అసమానతలకు కారణం కనిపిస్తుంది. దేశంలో కొన్ని రాష్ట్రాలు మరీ అభివృద్ధి చెంది, కొన్ని రాష్ట్రాలు మరీ వెనుకబడి ఉండటానికి ఈ పద్ధతి కొంతవరకు కారణం కావడమే గాక, అనేక రకాల సమస్యలను గూడా సృష్టించింది. ఇందుమూలంగా తేలింది ఏమిటంటే, భారత దేశం వంటి దేశంలో అభివృద్ధి సాధించడం ఎరిపోదని, ఆ సాధించే అభివృద్ధి దేశంలోని సర్వరాష్ట్రాల అభ్యున్నతికి దారి తీసినప్పుడే, అది పరిపూర్ణం కాగలదు. అందువల్ల ఇప్పుడు దేశం అణు యుగంలో ప్రవేశించిందా లేదా అన్నది ముఖ్య సమస్య కాదు. ఏ యుగం ప్రవేశించినా, దేశంలో సమాన అభివృద్ధిని సాధించడానికి జరుగుతున్న ప్రయత్నం ఏమిటన్న దే ప్రశ్న; అంతేగాక, కేంద్ర రంగం పెట్టుబడి ఎంతవరకు ఈ అసమానతలను తొలగించడానికి వినియోగం అవుతున్నది అన్నది ఇంకో ప్రశ్న. ఈ ప్రశ్నలకు సరియైన సమాధానం కుదిరినాడు, ఇప్పుడు ప్రారంభమైన అణుశక్తియుగం సార్థకమై, దేశంయొక్క సమాభివృద్ధికి మార్గం ఏర్పడి, ఇజమలతో నిమిత్తంలేనిసంవన్న సమాజం దేశంలో అవతరిస్తుంది.

విదేశీ నూనె కంపెనీలపై కేంద్రప్రభుత్వం ఆంక్షలు

ముడినూనె ధరలు తగ్గించనందుకు విదేశీ మారకద్రవ్యంలో 20 శాతం కోత

న్యూఢిల్లీ, జనవరి 20 :

భారత్‌లోని మూడు విదేశీ నూనె కంపెనీలు ఇతర దేశాల నుంచి ముడినూనె దిగుమతి చేసుకొనడానికి అవసరమైన విదేశీ మారకద్రవ్యంలో 20 శాతం మేరకు భారత ప్రభుత్వం కోత పెట్టింది.

ఈ నిర్ణయం జనవరి మూడవ వారం ఉంటుందని ఆయన తెలిపారు.

నుంచి అమలులోకి వచ్చింది.

ఈ కంపెనీలు ఇప్పటికైనా సవ్యంగా

గత డిసెంబరు మధ్య భాగంలో ముడి నూనె దిగుమతికి అవసరమైన విదేశీమారక ద్రవ్యంలో 7.5 శాతం తగ్గించబడింది. ఇప్పుడు అదనంగా 12.5 శాతం తగ్గించగా మొత్తం 20 శాతమైంది.

ఆలోచించి ధరను తగ్గించడానికి పూనుకొనాలని కేంద్రం హెచ్చరించినట్లు తెలియజేసింది. జరుపకుండానే తర్వాతిచర్య తీసుకొనగలదని ఆయన హెచ్చరించారు.

దిగుమతి చేసుకుంటున్న ముడి నూనె ధరను బారెల్‌కు 1.28 డాలర్లకు తగ్గించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను విదేశీ నూనె కంపెనీలైన – బర్మాషెల్, ఎస్సో, కాల్‌టెక్స్ –లు నిరాకరించినందున ప్రభుత్వం పై నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర పెట్రోలియమ్, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ పైన పేర్కొన్న మూడు కంపెనీ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ ప్రతినిధులను కేంద్రమంత్రి పిలిపించారు.

ఇప్పటికైనా ముడి నూనె ధరను తగ్గించడానికి అంగీకరించని పక్షంలో అమలు లైసెన్సు ప్రకారం ఉత్పత్తి చేయడానికి అనుమతించిన మేరకే చమురు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించగలదని, ఈ ఆదేశం ఫిబ్రవరి 14 నుంచి అమలులోకి రాగలదని మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ గట్టిగాహెచ్చరించారు. ఇంతేగాక ఇకనుంచి చమురు, సహజవాయువుల కేంద్ర సంస్థ సరఫరా చేసే ముడినూనెను మాత్రమే ఈ కంపెనీలు శుద్ధి చేయవలసి వచ్చింది.

"ఓటర్లకు మంత్రులు ఫోను చెయడం అక్రమం కాదు"

గిరి ఎన్నిక దావాలో ఫిర్యాదీ వాదన

న్యూఢిల్లీ, జనవరి 20 : రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి. వి. గిరికే వోటు చేయాలని, లేనిపక్షంలో తమ ప్రాణాన్ని కోల్పోగలరని కేంద్ర మంత్రులు కొందరు ఓటర్లకు ఫోను ద్వారా హెచ్చరించినట్లు చెప్పబడుతున్న సంగతి, అసంగతమైనవనలుకులుబడిని విచారించడం క్రిందకు రాదని శ్రీ గిరి తరఫు న్యాయవాది శ్రీ పి. కె. దఫ్తారీ సుప్రీం కోర్టులో వాదించారు.

రాష్ట్రపతిగా శ్రీ గిరి ఎన్నిక చెల్లదంటూ వచ్చిన దావాపై శ్రీ దఫ్తారీ రెండవరోజుగా విన్నతన వాదాన్ని కొనసాగించారు.

టెలిఫోన్‌లో ఎవరిని పిలవడం జరిగింది, ఏమి మాటాడడం జరిగింది, అన్న ముఖ్యమైన వివరాలను, వాస్తవాలను దావా దరఖాస్తులో పేర్కొనలేదని ఆయన చెప్పారు.

వ్యాయమూర్తి భార్గవ కలుగజేసుకొని మాట్లాడుతూ టెలిఫోన్‌లు చేసిన మంత్రుల పేర్లు, ఫోన్‌లో మాట్లాడిన సంగతులు దరఖాస్తులో ఇవ్వబడినయున్నాయి. ఓటర్ల పేర్లు మాత్రం లేవన్నారు. వారి రెండోపేరి అండ్రేసు ఆఫీసులో ఈ వివరాలు ఇచ్చారని, వాటినితెలుసుకోడం కోసం ప్రతివాది వాయిదా కోరాలని వుండవలసిందని ఆయన అన్నారు.

ఆలోచన అన్నప్పుడల్లా వున్నదని శ్రీ దఫ్తారీ చెప్పారు. ఆలోచనలో పేర్కొన్న సంగతి అసితీ చర క్రిందకు రాదన్నారు.

ఓటర్లు ఏలాంటి ఆదరణను కోల్పోతారో వివరించలేదన్నారు. ఓటర్ల భావి ఆదరవు గురించి వారి ప్రస్తావించారా లేక ఇదివరకే పొందిన ఆదరవు గురించి ప్రస్తావించారా స్పష్టం కాలేదన్నారు. ప్రతి టెలిఫోన్ పిలుపు ఒక్కొక్క ప్రత్యేక అసితీ చర్య క్రిందకు వస్తుందని, అయితే అన్ని టెలిఫోన్ పిలుపులను ఉమ్మడి అసితీ చర్యగా ప్రస్తావించడం సమంజసం కాదని ఆయన అన్నారు. కాని ఏ వ్యక్తికి టెలిఫోన్ పిలుపు వెళ్ళింది, పరిణామాల గురించి ఏమి జరిగిందనే విషయం టెలిఫోన్‌లో లేనందువల్ల ఇందులో అసితీ చర్య అనేది నిజానికి లేదన్నారు. టెలిఫోన్ ఎప్పుడు చేసింది, ఎక్కడ చేసింది కూడా ప్రస్తావించబడలేదన్నారు. జరిగింపు త్వరపడ్డారా కూడా పరిశీలించవలసి వున్నదన్నారు. జరిగింపు అనేది అక్రమమైన పిలుపులకు బలి క్రిందకు వచ్చేటప్పుడు అది ఆచరణయోగ్యమైనదిగా వుండాలని శ్రీ దఫ్తారీ వాదించారు.

న్యాయమూర్తి భార్గవ జోక్యంచేసుకొని పని చేస్తుందనే ఆశాభావంతో జరిగింపడం జరిగిందన్నారు. జరిగింపు జరిగిందనే సంగతి చాలన్నారు.

న్యాయమూర్తి సిక్రీ మాట్లాడుతూ తాను జరిగిస్తే లొంగని వ్యక్తిని ఏ మంత్రి కూడా మార్కుగా బెదిరించడన్నారు. టెలిఫోన్ పిలుపులు అందుకొన్నట్లు చెప్పబడుతున్న వోటర్లు ఏదో ఒక దశలో మంత్రుల ప్రభావం పొంది అన్నా వుండాలి, లేదా ప్రాణాన్ని ఆశించివుండాలని ఆయన చెప్పారు. సుబ్బారావు ముఖం తెలియని వారికి ఎవరూ ఫోన్ చేయలేదన్నారు.

కేంద్రమంత్రులు శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్, శ్రీ యూనస్‌సలీమ్‌లతో వచ్చిన ఆరోపణ గురించి ప్రతిపక్షాలవారు ప్రస్తావించారా? అన్నిటి వోటర్లు దగ్గరకు వెళ్ళి శ్రీ పంజీరెడ్డి జనసంఘం అభ్యర్థి అని ఆయన ఎన్నికలు ముగ్గురినీ తుడిచి పెడతారని చెప్పినట్లు ఆరోపించడం జరిగిందని అన్నారు.

ఇది పూర్తిగా రాజకీయమైన ప్రచారమని అందువల్ల అక్రమమైన పనులకుబదిలే యోగం క్రిందకు రాదని అన్నారు. ముస్లిం జాతి విద్యార్థుల ప్రవర్తనను గురించి చెప్పారిందనడం అర్థరహితమని, ఎందువల్ల నంటే ఈ సిద్ధాంతం పట్ల జనసంఘానికి విశ్వాసం లేదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి రాష్ట్రపతిగా పనిచేసే, పశ్చిమ బెంగాల్‌లోను, ఆంధ్రప్రదేశ్‌లోను రాష్ట్రపతి పాలన విధించగలనని బెదిరించన్న ఆరోపణలో కూడా పసలేదన్నారు.

తన రాష్ట్రంలో రాజ్యాంగ విచ్ఛిత్తి జరిగిందన్న నమ్మకం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు కల్గితే, ఆ మేరకు కేంద్రానికి నివేదిక పంపగల రాష్ట్రపతి పాలన విధింపు జరగగలదని ఆయన అన్నారు.

శ్రీ డి. పి. ధార్‌ను మాస్కో నుంచి పిలిపించడం, రాష్ట్రపతి ఎన్నిక సమయంలో ఆయన జమ్మూ, కాశ్మీర్‌లో పర్యటించడం ప్రచారం క్రిందకు వస్తుందే కాని, అక్రమ పనులకుబదిలే క్రిందకురాదని శ్రీ దఫ్తారీ చెప్పారు.

1952 చట్టంలోని 4, 6 (3) నిబంధనలు రాజ్యాంగ విరుద్ధం కావని ఆయన వాదించారు.

వోటర్లలో ఇద్దరు ఒక అభ్యర్థి పేరును ప్రతిపాదించి, బలపరచాలనే నిబంధనను ఎన్నికల నియమాలు చేయడానికన్నారు. వోటర్ల జాబితాకు సంబంధించినంత వరకు ముద్రితమై నదానికంటే సర్టిఫై చేయబడిన నకలు అధికారయుక్తమైనదని ఆయన అన్నారు.

దానిమీద న్యాయమూర్తి భార్గవ వ్యాఖ్యానిస్తూ ముద్రితమైన గెజెట్ మీద సంతకం అధికారులు సాధారణంగా ముద్రితమైన వోటర్ల జాబితా ప్రతిని ఎందరు అధికారులు కూడా అడిగారు.

అభ్యర్థి పేరును ప్రతిపాదించి, బలపరచే వారికి సంబంధించి నిబంధన విషయంలో ప్రతిపాదించిన వ్యక్తి బలపరచిన వ్యక్తి అనుకొంటే అభ్యర్థి పేరు చేయడం కేవలం అనుభవం ద్వారా తెలిసిన విషయమన్నారు.

రెండింటి అధారంగానే వచ్చినా ఎక్కువగా అదర్శాలఆధారంగానే వచ్చింది.

నిజలింగప్ప సోషలిజంను ఎగతాళి చేసే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలలో వున్న తారతమ్యాలను తగ్గించడానికి కాంగ్రెసు తగినంతగా చేయలేక పోయిందని రెండు కాంగ్రెసులవారు అంగీకరిస్తున్నారు. కాని నిజలింగప్ప కాంగ్రెసులో యువుడున్న సమాజ పరిస్థితిని అలాగే వుండాలని ఆకాంక్ష కనిపిస్తుంది. కాబట్టి అట్టడుగున వున్న ప్రజలకు ఆశలు పెట్టటం కాక కాల విర్గీయం ప్రకారం నెరవేర్చే కార్యక్రమం చేపట్టాలి. గ్రామ స్థాయినుంచి వందాయతి స్థాయినుంచి కృషి చేయాలి. అందుకనేచ్చే వందాయతి ఎన్నికలలో ప్రత్యక్ష ఎన్నికలు ప్రవేశపెటుతారని ఆశిస్తున్నాను.

పుతుంబాక శ్రీరాములు ప్రసంగిస్తూ, కాంగ్రెసులో చీలిక యిది ప్రథమం కాక పోయినా యిప్పుడు చీలిన విధంగా యిది వరకెప్పుడు చీలలేదు. ఇది మంచికే వచ్చింది. ఒక చెడుతోటు ఒక మంచి కూడా వుంటుంది. ఇది కొత్త కాంగ్రెసు అంటున్నారు. కాని యిది కొత్త కాంగ్రెసు ఎంతమాత్రం కాదు. కమ్యూనిస్టుల మీద, జనసంఘంమీద స్వతంత్రపార్టీమీద పోరాటం మానేసి యిప్పుడు మనం మనలో మనమే వెన్నుపోటు పొడుచుకుంటున్నాం. దేశం ఎక్కడికి పోతుంది. పరిస్థితి ఏమిటి అని ఆలోచించాలి. అసత్యం ప్రచారం చేసి ప్రజలను రెచ్చకొట్టటం తగదు.

శ్రీయులు పై. ఆర్. కె. రెడ్డి గుంటూరు వల్లి వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు వి. రాజగోపాలాచారి అవుతు సుబ్బారెడ్డి గాదె వెంకటరెడ్డి మొదలగువారు ప్రసంగించారు

తుపాకుల బలం బలం కాదు

(1 వ పేజీ తరువాయి)

రించారు. ఈ సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ సూర్యనారాయణప్ప అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా వచ్చి నప్పుడుకన్నిచోట్ల బొద్దుబొద్దులావుపాటివళ్ళు ఇప్పుడు కనించడం లేదు. ఇప్పుడు ఉత్సాహవంతులు యువకులుకన్పిస్తున్నారు.స్వరాజ్యానికి పూర్వం కాంగ్రెస్ వాదులు ఈ విధంగా ఉండేవారు. కాంగ్రెస్‌లో తిరిగి వేడు ఉత్సాహం కన్పిస్తోంది. ఇది శుభసూచకం ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉండాలంటే, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి. దబ్బు ఇచ్చి మంత్రిపదవులు సంపాదించుకొనే వారు తయారైనారు. అహ్మదాబాద్ సభకు గాంధి నెహ్రూ లేక పోయినా, సంస్థ పై గల విశ్వాసంతో సమ్మకంతో లక్షలాది మందివచ్చారు. బొంబాయిలో జరిగింది అధికారిక కాంగ్రెస్. కాంగ్రెసు చుట్టూ తిరిగే కాంగ్రెస్ ప్రజలలో ఇప్పుడు కానవచిన ఉత్సాహం ఇంతకాలం ఎక్కడ దాగి ఉంది. అధికారంలో ఉన్న వారు అన్న పర్మిట్లు లైసెన్సులు ఇచ్చి అధికారం నిలుపుకోవడానికి కృషి చేస్తున్నారు. ఈ అధికారం శాశ్వతమైనది కాదు. వ్యాపారం ద్వారా సంపాదించే బలంకూడా తాత్కాలికమే తుపాకి బలం పశుబలం విద్యార్థులు, యువకులు, శ్రామికులు ఐక్యంగా ఉండి మోక్షణతో ఎవరు అధికారాని దుర్వినియోగం చేస్తున్నారో వసిగట్టాలి. అనుభవం లేక ఇందిరాగాంధిని ప్రధానిగా ఎన్నుకున్నాం. మా ఆశ ఫలించలేదు. ఆమె కాంగ్రెస్‌ను చీల్చింది. దేశానికి మేలు చేయడం లేదు. డి. ఎం. కె. , కమ్యూనిస్టులు చెప్పిన పనులు ఆమె చేయాలి. లేకపోతే ఆమెకు అధికారం దక్కదు. ఆశలకు లొంగవద్దు. శక్తివంతులై ఐక్యతతో అధికారం సాధించడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి మద్రాసు

మద్రాసు, జనవరి 20: ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి మద్రాసు సప్తమ వార్షికోత్సవం 26 వ తేదీ సోమవారం శ్రీ కృష్ణా స్కూలులో ఉదయం 10 గం. లకు విశ్వశాంతి వారి కంచికోట నివేదన ప్రదర్శిస్తారు.

[illegible] కొందరు అభ్యర్థులకు [illegible] ఓట్లు వేయడానికి [illegible]

శ్రీ దఫ్తారీ వాదన సరియైనదా కాదా [illegible] తుంది.

సిండికెట్, ఇండికెట్‌లతో సంబంధంలేని మూడో వర్గం

ప్రజాస్వామ్యవాదులతో, సోషలిస్టులతో ఏర్పడాలని నంబూద్రిపాద్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 20: సిండికెట్ అనుకూల వివాద పక్షాలతోను, ఇందిరా గాంధి, ఆమె అనుయాయులకు చెందిన ప్రగతిశీల బృందంతోను సంబంధం లేని తీవ్ర ప్రజాస్వామ్యవాదులు, సోషలిస్టులు కలిసి దేశంలోమూడో వర్గంగా ఏర్పడాలని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిగురించి ఢిల్లీ విశ్వవిద్యాలయం సభలో శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగిస్తూ తీవ్ర ప్రజాస్వామ్యవాదులు సిండికెట్ ఇండికెట్‌లను విడివిడి సమస్యలనా పరిగణించి వ్యూహా పూరితమైన దృక్పథాన్ని అవలంబించి రెండింటిని ప్రతిఘటించాలని అన్నారు.

ముందుగా ఏదైనా ఎన్నికలు జరిగితే సిండికెట్ ఇండికెట్‌లలో ఏ ఒక్కదానికి మెజారిటీ సిద్ధించబోదని అందువలన ఏ మనస్కమైన పార్టీలతో పొత్తు గురించి మాట్లాడుతున్నారని ఆయన చెప్పారు. రెండు రకాల పొత్తులు కుదరడానికి అవకాశాలు కనపడి ఆయన అన్నారు. సిండికెట్, జనసంఘం, స్వతంత్రపార్టీలు ఒకవర్గంగాను ఇందిరా వర్గం, బి. కె. డి. బంగ్లా కాంగ్రెస్, అకాలీదళ్, డి. ఎం. కె., ముస్లిం లీగ్ ఒక వర్గంగాను ఏర్పడవచ్చునన్నారు.

మితవాద కమ్యూనిస్ట్ పార్టీ కూడా చేరుతుందో లేదో తనకు తెలియదన్నారు. వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమ పార్టీలు ఈ రెండు వర్గాలలో దేనిలోనూ చేరబోవన్నారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు : జనవరి 21 బుధవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది 22 గురువారం—సాయంత్రం గం. 6–25 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: జనవరి 21 బుధవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. గదాయోగం మంచిదికాదు. 22 గురువారం—సాయంత్రం గం. 6–25 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. ఉదయం గం. 7–39 వరకు సిద్ధయోగం మంచిది. తరువాత శుభయోగం మంచిది.

వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.

జన్మదినఫలం : జనవరి 21 —గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం సంతోషమకు గురికాగలరు. వందల్రూపాయల్లో చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఉద్యోగంలో మీకు మున్ముందు ఉపయోగాలు మార్పులు వస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

21 1. 1970 బుధవారం

శక సం. 1891 మాఘ మాసం 1

మేషం

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అధికారులవల్ల జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. అశ్వినీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రతి విషయంలో పట్టుదల ఉంటుంది. సహచరుల విషయాలు తెలుసుకుంటారు. పని దక్కాలక్షేత్రాల్లో పాల్గొంటారు. రోహిణీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

మీ దాకచక్యానే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. పత్రిక సాంగత్యం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. పునర్వసూనక్షత్ర జాతకుల మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తిలో మీపట్ల పరిపూర్ణంగా నమ్మకం లగదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులకుమాత్రం కొంచెం బాగా ఉంటుంది

సింహం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు మిత్రుల సహాయం లభిస్తుంది. మఘానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో ప్రయోజనకరమైన సంభాషణలను జరుపగలరు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తిలో మీకు నూతన అవకాశాలు లభిస్తాయి. అనుకూల వార్తలను వింటారు. మీకు మిత్రులను కొల్పుకుంటారు. ఉద్యోగంలో మిత్రులకు సహాయం చేయగలరు. చిత్రా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృశ్చికం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సహనముతో కూడిన వ్యవహారాల్లో జయం చేకూడడం తగదు. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. జేష్ఠానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. ప్రయాణాలోచనలు చేస్తారు. భవిష్యత్తున చేపట్టే వ్యాపారాలు ప్రారంభించడానికి యిది సమయం కాదు. మూలానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి, జరిగేది మరొకటి కావచ్చును. వృత్తిలో పోటీతనం పెరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. పనిచేసే కాలక్షేత్రాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. పూర్వభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

మీరు మొదటగానే అరంభించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ప్రత్యర్థులు చేస్తారు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

ఎల్. చక్రపాణి

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి

న్యూఢిల్లీ, జనవరి 20 : పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి విధించుటకు ఉద్దేశించిన ఒక సమగ్ర బిల్లును కేంద్ర ప్రభుత్వం త్వరలో తయారుచేసి, రాష్ట్రాల అభిప్రాయాలకు ఆ బిల్లును త్వరలో పంపనున్నది.

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి బొంబాయిలో కొత్త కాంగ్రెసు సమావేశ ఆమోదించిన తీర్మానంలో త్వరగా అమలు చేయుదులిన అంశాలలో కలటిగా పేర్కొనబడింది.

అయితే మొన్న సమావేశములో కొత్త కాంగ్రెసు అధిష్ఠానవర్గం, ఈ బిల్లును రుట్టం చేయవలసిన బాధ్యతను రాష్ట్రాల చేతుల్లో కేంద్రమే పూనుకోవలో నిర్ణయించలేదు.

రాజ్యాంగంలోని 249వ అధికరణ క్రింద రాష్ట్రాల తరపే ప్రయత్నంగా ఈ బిల్లును శాసనం చేయవచ్చు లేక 252 అధికరణం క్రింద, రెండు లేక మరిన్ని రాష్ట్రాల తీర్మానాల ద్వారా, తమ తరఫున ఈ శాసనం చేయవలసినదిగా కేంద్రానికి అధికారం దత్తం చేయవచ్చును.

ఈ 19న విజయవాడ రైల్ మిల్లర్స్ హాలులో జరిగిన ఆంధ్ర జిల్లాల కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగించారు. శ్రీ జి. వి. కొండయ్య, డా. టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య, శ్రీమతి దొడ్డపనేని ఇందిర ప్రభృతులను కూడా చిత్రంలో చూడవచ్చు.

తూర్పుగోదావరి జిల్లాపరిషత్ కార్యాలయము

పోస్టల్ వెల్ఫేర్ సెక్షను, తేది 18—1—1970.

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా సాంఘిక సంక్షేమాధికారి యానమన్నయనులో నున్న కాకినాడ క్రొత్త మేకింగు సెంటరులో ఉత్పత్తులైనట్టి విద్యార్థినులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క కాలు కుట్టు మిషను, మరియు పరికరములతో బట్టలు, స్కర్టులు, కత్తెర వస్త్రాలు తయారుచేసి ఉన్నవి. గాన తేది 1-2-70 సాయంత్రం 3 గంటలవరకు సైన్ చేయబడిన సరకులు ఒక్కొక్కటి ఏ రేటుకు సెంటరుకు సప్లయి చేయుటకు ఏలువడునో వాటికు టెండర్లు కాకినాడ జిల్లాపరిషత్ లో నున్న జిల్లా సాంఘిక సంక్షేమాధికారికి తిరుగవబడును. టెండరులో సేల్సు టాక్సు విధిగా చూపవలెను. పరరు టెండర్లు తూర్పుగోదావరి జిల్లా సాంఘిక సంక్షేమాధికారిచే గాని తత్ వారి అనుమతిపై యితర ఉద్యోగితోగాని తేది 1—2—1970 సాయంత్రం 4 గంటలకు ఆ సమక్షములో హాజరైన టెండర్దారుల సమక్షమునెరువబడును.

1 కనరుతో సహా యిండియన్ విజన్లు.
2 టేకు వుడ్ నల్ బల్లలు. ఒక్కొక్కదాని సైజు 48" × 30" × 6")
3 టేకువుడ్ స్టూలు బల్లలు. ఒక్కొక్క దాని సైజు 21" × 14" × 12"
4 కత్తెర. (సిరిట్) ఒక్కొక్క దాని సైజు 10"

(సం.) ఎ. రామకోటయ్య,
జిల్లా సాంఘిక సంక్షేమాధికారి, కాకినాడ.

సెక్రటేరియట్ ట్రైనింగ్ స్కూలు

(దేశీయాంగ మంత్రిత్వ శాఖ)

నవరణ

క్లర్కుల గ్రేడు పరీక్ష (IV వ తరగతి సిబ్బందికి) 1969

ఇందుకు సంబంధించిన వివరములకు తెలియజేయడమనగా 1969, క్లర్కుల గ్రేడ్ పరీక్ష (IV వ తరగతి సిబ్బందికి)కు హాజరు కావున్న అభ్యర్థులందరు యుపులో గరిష్ట వయోపరిమితి నిబంధనను కూడ ప్రభుత్వము కొంతవరకు సడలించినది. వివరించిన పరిమితి ప్రకారము అభ్యర్థికి తేది 1 జనవరి 1969 నాటికి 45 సంవత్సరాల వైనదీ వయసు ఉండరాదు. అనగా అతని పుట్టినతేది 1 జనవరి 1924 పూర్వము మునకు చెంది ఉండకూడదు.

షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులకు పై గరిష్ట వయోపరిమితి ఇంకను 5 సంవత్సరాలు అదనముగా పొందబడును.

పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయము (పరీక్షల విభాగము), సెక్రటేరియట్ ట్రైనింగు స్కూలు, 1 ఆర్.కె. పురం, న్యూఢిల్లీ—22 వరకు లోగడ తెలిపినట్లు 24—1—70 వరకు కాకుండా 31 జనవరి 1970 వరకు పంపవచ్చును. 31—1—1970 కి తర్వాత దాఖలగు దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలో పరిశీలించరు.

davp. 561(57)/69

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు

ఈ క్రింద వివరింపబడిన స్క్రాపనులయందలి లోకో యార్డులందు 1-4-1970 తేదీనుండి 31-3-1971 వరకుగల కాలములో బూడిద హాండ్లింగ్ మరియు నుసిబొగ్గు యేరుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పెద్ద పేరు	టెండరు విలువ సుమారు	ఎర్నెస్టు మనీ
గుంతకల్లు	రు. 16000/—	800/—
పాకాల	5700/—	285/—
ధర్మవరం	3500/—	175/—
గుత్తి	7700/—	385/—
బందలూరు	7000/—	350/—
రేణిగుంట (BG & MG)	17000/—	850/—
హొస్పేట (BG)	2700/—	135/—

1. టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 11—2—70 మ॥ 12 గం
2. ధరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది : 11—2—70 మ॥ 12 గం
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది : 12—2—70 సా॥ 3 గం
4. టెండర్లు తెరుచు తేది : 12—2—70 సా॥ 4 గం

ధరావత్తు సొమ్మును డివిజనల్ మేమ్మార్, గుంతకల్లు వారికిగాని లేక చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు వారికి చెల్లించవలెను.

టెండరు ఫారములు [ఇతరులకు మార్చరాదు] కావలసినవారు వాటి ఖరీదు క్రింద రు. 5/— [అయిదు రూపాయలు] డివిజనల్ సూపరింటెండెంటు [మెకానికల్]/దక్షిణ రైల్వే, గుంతకల్లు వారి ఆఫీసులో 11—2—1970 తేది మ॥ 12 గంటలలోగా చెల్లించి పొందవచ్చును.

ఇతర వివరములు టెండరు ఫారములో గలవు.

గుంతకల్లు
తేది 13—1—1970 డివిజనల్ సూపరింటెండెంటు.

ధైర్యస్థైర్యాలతో ధైర్యంగా ఎదుర్కోవాలి

ప్రజలకు సంజీవరెడ్డి విజ్ఞప్తి : ఏలూరులో కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం

ఏలూరు, జనవరి 20 :

తాము ఇష్టపడని ప్రసంగాలను ఎవరూ చేయటం సహించలేక పోవటం అనేది చాలా ప్రమాదకరమైన ధోరణి అనీ, ఇట్టి అసహన ధోరణిని ప్రజలు ఎట్టి త్యాగానికైనా సిద్ధపడి ప్రతిఘటించాలనీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న విజ్ఞప్తి చేశారు.

మొన్నరాత్రి రాజమండ్రి బహిరంగసభలో రాళ్ళురువ్వబడిన దుష్పరిణామం గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా అన్నారు

ఇక్కడ హిందూయువజన సంఘం హాలులో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సభకు మూడువేలమంది హాజరైనారు.

ప్రజల భయం విడనాడి అట్టి దోరణుల వలన ఏర్పడగల ప్రమాదకర పరిస్థితుల గురించి అందరకూ తెలియజేయటానికి కృషిచేయాలని ఆయన అన్నారు.

సభకు శ్రీ కీర్ల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ గారపాటి చినకనకయ్య శ్రీ సంజీవరెడ్డికి, వరిత పాటు పర్యటిస్తున్న శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, పెండ కంట వెంకటసుబ్బయ్య, నందా నారాయణప్ప, మిస్సుల సూర్యనారాయణ, దాట్ల బలరామరాజు, శ్రీమతి అమ్మన్నరాజా గార్లకు స్వాగతం పలికారు. సభకు హాజరైనవారిలో శ్రీయుతులు అముదాల అప్పలస్వామి, కె. సుబ్బయ్య, అన్నెం శివరావు, యి. కె. వి. కృష్ణాసత్యరాం, గొట్టిముక్కల సూరపరాజు, కమ్మా రామచంద్రరావు, జన్నాబి అప్పారావుగుప్తా, కిదారి వీరయ్య, గోకరాజు శ్రీరామరాజు, కలిదిండి సత్యనారాయణరాజు, లింగముల్లు శివరామప్రసాద్, ఉప్పు తాతయ్య ప్రభృతులున్నారు.

ఈ సభ జరుగుటకు ముందు శ్రీ పాత గార్ల రామమోహనరావు, శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులకు ఉదయపు భోజనం ఏర్పాటుచేసి ఆతిథ్యం ఇచ్చారు.

శ్రీ సంజీవరెడ్డికి అనేకులు పూలమాలలు వేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ, రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసుకు మంచిబలంవున్నా, రాష్ట్రపతి పదవికి ఎన్నికలో దాదాపు సగమంది కాంగ్రెసు శాసన కర్తలు, కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ సంజీవరెడ్డికి వ్యతిరేకంగా వోటు చేయటం శోచనీయం అన్నారు. ఇప్పుడు వీరు తాము కాంగ్రెసువాదులమని ఎలా చెప్పుకోగల్గుతారు అని ప్రశ్నించారు. శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం ఇవ్వవద్దనీ, ఆయన మా గ్రామే సభలకు వెళ్ళవద్దని కొందరు ప్రచారం చేయుటమును కూడా ఆయన గర్హించారు.

కాంగ్రెసులో చీలిక తెచ్చిపెట్టిన వారు కాంగ్రెసుపార్టికి చేసిన హానిలోంచీ, దేశానికి ఎక్కువహాని చేశారనీ, ఎందుకంటే ఆగా చీలికవల్ల దేశం సుస్థిర ప్రభుత్వం కోల్పోయిందనీ శ్రీమతిఅమ్మన్నరాజా మా గ్రామితూ ఎన్నారు. తమను ఎదిరించినవారు తిరిగిస్తారనే భయం ఎందువలననో శ్రీమతి ఇందిరాగాంధికి ఏర్పడి, పార్టిలో లేగా చీలిక తెచ్చారనీ, పార్టి ఆదేశాలను ప్రధానమంత్రి కూడా శిరసావహించవలసిందేనని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టి ప్రధాని దిగిపోవలని కోరేయోడల ప్రధాని దిగిపోవలసిందేనని, ఇదివరలో కూడా పార్టిలో విభేదాలు వచ్చినవికాని, పార్టితో బేదాభిప్రాయం వచ్చినవారు బయటకు వెళ్ళిపోయారు. అలాగే శ్రీమతి ఇందిరాగాంధి మాత్రం పార్టి విచ్ఛిన్నం చేయ నికి ఇష్టపడ్డారు అని ఆమె అన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ ప్రసంగంలో ఒక గాంధి కాంగ్రెసును మంచి క్రమశిక్షణగల సంస్థగా నిర్మించి దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించగా, పోరోక గాంధి - శ్రీమతి ఇందిరాగాంధి - కాంగ్రెసును నాశనం చేసేందుకు పూనుకొన్నారని, 20 ఎళ్ళనుంచీ కాంగ్రెసు వ్యతిరేకులు సాధించలేని కాంగ్రెసు చీలికను శ్రీమతిగాంధి సాధించారనీ అన్నారు.

శ్రీ సందా నారాయణప్ప తమ ప్రసంగంలో, గతరాత్రి రాజమండ్రి సభలో సంఘటనలను వివరిస్తూ, శ్రీ సంజీవరెడ్డి సందేశాన్ని విన నానికి 25 వేలమంది ప్రజ సమావేశంకాగా, అధికారంలో వున్నవారు విరుమించిన కేవలం 20 మంది గూండాలు కమ్యూనిస్టుల తోడ్పాటుతో, సభను గందరగోళం చేశారనీ, మైకులను ధ్వంసంచేసి దీపాలను పోగొట్టారనీ, దూషణలకుదిగి రాళ్ళు విసిరారనీ ఇంత జరుగుతూ వుండగా, పోలీసులు ఏమీ పట్టించుకోక వూరికే చూస్తూ వుండిపోయారనీ అన్నారు. పోలీసు సూపరింటెండెంటు, ఇన్స్పెక్టరులు, పోలీసు జవానులు, సభలోనే వుండి వారు చేసినట్లల్లా చేతులు బొడించి గూండాలను ప్రోత్సహించటమేగాని, ఏమీ చర్యతీసుకోలేదనీ శ్రీ నారాయణప్ప విమర్శించారు. దీన్నిబట్టిచూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కొనసాగుతున్నట్లు ఎవరు చెప్పగలరు ? రాష్ట్రాలలో వాక్స్వాతంత్ర్యం గతించిన విషయంగా కన్పిస్తున్నది. అల్లరి మూకలను అదుపుపరచే శక్తి పోలీసులకు లోపించింది. ఈ దవుర్జన్య దోరణిని ప్రజలు ప్రతిఘటించాలి అన్నారు.

శ్రీ మిస్సుల సూర్యనారాయణ మాట్లాడుతూ, రాజమండ్రి సంఘటన తమకేమీ ఆశ్చర్యం కలిగించలేదు అన్నారు. ఎందుకంటే దేశం రాజధానిలోనే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పపైన, శ్రీమతి తారాకేశ్వరి సిన్హాపైన అమానుషత్వం జరగటంచూశామనీ, పై అమానుషత్వాలు జరిపినవారు నిర్భయించిన సభకు శ్రీమతి ఇందిరాగాంధి వెళ్లి పూలదండలు వేయించుకొని వారిని అభినందించటం విచిత్రం.

ఇంతకంటే విచిత్రం పాకిస్తాన్‌తో యుద్ధంలో ఘనవిజయం సాధించిపెట్టిన స్వర్గీయ శ్రీ లాల్‌బహదూర్ సతీమణినీ, వారి కుటుంబ సభ్యులను వారి ఇంటిబయట నుంచి నిందిస్తూ, వారిని ఇంటోల్లనుంచి బయటకురావటానికి భయపడేట్టుచేసిన సంఘటన. ఇదివరకు ప్రధానమంత్రి అయినవారుగానీ, ఇతరమంత్రులుగానీ విదేశాలకు వెడితే వారసరి మార్గంలో వెళ్లేవారు. కాని యీనాడు ప్రధానమంత్రి, విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఏ దేశం వెళ్లినా ముందు మాస్కోకువెళ్ళి అక్కడి నుంచి ఇతరదేశాలు పోతున్నారు. దీనికి కారణాలను ప్రజలు గ్రహించాలి. రోజురోజుకు కొత్త సిద్ధాంతాలు వెలుగులోకి వస్తున్నవి. అంతరాత్మ ప్రబోధం ప్రకారం వోటు చేయటం లేదా కొత్తవాటిలో మొదటిది. మరొకటి మతిపరమైన సిద్ధాంతం. సీనియర్ మంత్రి కొత్తకాంగ్రెసు అధ్యక్షులు అయిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆదాయపుపన్ను లెక్కలను దాఖలు చేయటం విస్మరించామని అన్నారు. ఇంకొక సిద్ధాంతం, పైళ్ళు కదిలించకపోవటం. ఉదాహరణకు ఒక రాత్రివేళ ప్రధానమంత్రి రహస్యంగా మద్రాసు వెళ్ళటానికి సంబంధించిన పైళ్ళు కొన్ని కనించలేదు. శ్రీ వెంకటస్వామి ఎప్పుడూ ప్రజాస్వామిక సోషలిజం తమ ధ్యేయం అని, ప్రజాస్వామ్యం అనేదానికిముందు ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన కూడా కాలక్రమేణ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యం కోసం పాటుపడాలని మా పార్లమెంటు సభ్యులకు వ్రాస్తున్నారు. అంటే వారికి ప్రజాస్వామ్యంకంటే కూడా సోషలిజం (సామ్యవాదం) ప్రధానం అన్నమాట.

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యమాట్లాడుతూ, పార్టీలో చీలిక వ్యక్తిగత విభేదాలవల్ల, తాపీ అధికారంలో కనుసాగలనే వంద కొంతమందికి వుండటంవలన ఏర్పడిందేకాని ఇంకేమీ కాదనీ, అహమ్మదాబాద్, బొంబాయి కాంగ్రెసు మహాసభలు ఆమోదించిన తీర్మానాలు విధానాలు పరిశీలించినా, విధానాల అంశాలకు రెండు కార్యవర్గాలు రూపొందించిన కార్యక్రమాలుచూచినా ఇది స్పష్టపడుతుందనీ పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించుటకు లేవగానే సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

తాము అధ్యక్షులైనా పదవికి అభ్యర్థిగా నిలబడుటకు ముందు జరిగిన సంఘటనలు ఆయన వివరించారు. తను ఒకలోజున పార్లమెంటు సమావేశం ముగిశాక తిరుపతి బయలుదేరి వెడుతూ వుండగా తమను శ్రీమతి ఇందిరాగాంధి మా గ్లాడుటకు రావలసిందిగా కబురు పంపారనీ, అపుడు రాష్ట్రపతిపదవికి నిలుచుటకు తమను ముందు ప్రధానమంత్రి స్వయంగా కోరారనీ, అంతకుముందు రాష్ట్రపతిపదవికి పోటీచేయాలని ఎన్నడూ తాము అనుకో లేదనీ, తమకంటే సీనియర్ నాయకుడైన శ్రీ నిజలింగప్ప కామరాజవంటివారు వున్నారనీ, తాము రాష్ట్రపతిపదవి పనిచేయనికి ఇంకా అంత పెద్దవయస్సులో లేము. ఇంకా రాజకీయాలలో చురుకుగా కొంతకాలం పాల్గొనదలిచామని తెలియజేశామని శ్రీ సంజీవరెడ్డి వివరించారు. ఈ అభిప్రాయాలను ప్రధాని పెట్టవేసి, సభ్యులతో సంప్రదించుటలో సమర్థ్యం చూపినదృష్ట్యా రాష్ట్రపతి పదవికి అందరికంటే మీరే తగినవారని శ్రీమతి గాంధి అని తమను ఒప్పించారన్నారు. అయితే తమను నిశ్చయంగా ఎన్నుకోకుండానే నిలబడమనే వరకు పై పైమాటే చెప్పారు. ఆ తర్వాత తాము విదేశపరిటనకై వెళ్ళి ఒక నెల ఆయాత్ర తిరిగి వచ్చామనీ, ఆపాటికి తగాదా అంతా చెలరేగుటం అయిందనీ అన్నారు. లోగడ ఇటువంటి వివాదాలు తలెత్తినప్పుడు, సర్దుబాటు చేసేందుకు శ్రీనెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వంటివారు వుండేవారు. విభేదాలను సర్దుబాటు చేసుకోవలసిందిగా వీళ్ళకులకు వారు ఆదేశించగలిగేవారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి ఉన్నతపదవిలోవున్నా చాలమంది ప్రధానమంత్రులకంటే చిన్నవారు.

దేశంలో పేదరికం నిర్మూలించ నిశ్చయించుకొని తమకు అడ్డుతగులుతున్నారని శ్రీమతి ఇందిరాగాంధి చెబుతున్నారు. ఎవరు దీనికి అడ్డుతగులుతారు ? శ్రీ నిజలింగప్పగానీ, శ్రీ కామరాజుగానీ, తాముగానీ పేదరికం నిర్మూలనకు అడ్డుతగిలే వాళ్ళుకాదు కానీ, తమకు మొదటినుంచి దారిద్రం అంటే ఏమిటో తెలుసనీ, శ్రీమతి ఇందిరాగాంధి సంపన్న కుటుంబంలో జన్మించారనీ, ఆమెమామిత్రులందరూ ఉన్నతస్థానాలలోనివారేననీ, అందుచేత పేదరికం అంటే ఆమెకు ఏమీ తెలియదని అన్నారు. పైగా స్వతంత్రం వచ్చినప్పటినుంచీ అధికారంలో వున్నది ఆమెతండ్రి శ్రీ నెహ్రూయే. ఆయన చెప్పిన నిర్ణయాలను కాదని ధైర్యం మాలో ఎవరికయినా వుందేదా? ఆతర్వాత శ్రీ శాస్త్రివున్న కొద్దినెలలూ పాలనాధికారంలో వుంటున్నది శ్రీమతి ఇందిరాగాంధియే. దేశంలో పేదరికం నిర్మూలనకు ఎవరు ఎవరికి అడ్డుపడినట్లు ? అని శ్రీ సంజీవరెడ్డి ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ విబంధ విధానం సక్రమంగా అనుసరించేవారు. కాని ఇప్పుడు ప్రధానమంత్రి పార్టీలో చీలికవలన తమపదవి నిలబెట్టుకోటం కోసం రష్యా ఏజంట్లు అయిన మితవాద కమ్యూనిస్టులపై ఆధారపడవలసి వస్తున్నది. అందుకని మన విబంధ విధానం గాలికి వదిలివేయబడింది. అతివాద కమ్యూనిస్టులు రహస్యంగా పిస్టోలనుంచితప్పించుకున్నారు. మితవాద కమ్యూనిస్టుల మద్దతు కొనసాగించుకోవలంటే ప్రధానమంత్రి వారిపంథ అనుసరించటం తమవిధి. అందుకని అన్ని ఉన్నత పదవులూ నిర్వహించి ఎట్టి కీలకపదవీ వాటాహాలులేని మేము పరిఅయిన వంద ఏమిటో ఆమెకు చెప్పవలసి వచ్చింది. దేశాన్ని నియంత్రిత్వం నుంచి కాపాడుటకు అలా చేశాం. శ్రీ నెహ్రూ ఎప్పుడూ వాక్స్వాతంత్ర్యం గౌరవించేవారు. పత్రికా స్వాతంత్ర్యం మన్నించేవారు. ఇపుడు ఆ రెండు స్వాతంత్ర్యాలు అగ్గిపాలున్నవి. పత్రికా సంపాదకులను పిలిచి మీవ్రాయవలసింది వారికి చెప్పుతున్నారు. అప్పుడు సభలో ఒకరు తెలంగాణా గురించి ప్రసంగిస్తారు అని అడిగారు. ఆప్రశ్న సమాధానం ఆడుగుతారు ? మూడెళ్ళబట్టి యీ రాజకీయాలతో నాకు సంబంధంలేదు. రోజు ఇక్కడకు వచ్చేమంత్రులను ఆడగండి. వాళ్ళను అడగ నిచే వారికి పోలీసులరక్షణ వెంటవుంటుంది కనుక మీరు వారంటే భయపడి నన్ను అడుగుతున్నారేమో అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. (స్వ. వి)

విజయవాడలో ఇండ్లపన్ను పెంపు

పురపాలక సంఘం నిర్ణయం ఫలితం

విజయవాడ, జనవరి 20 :

విజయవాడ పురపాలకసంఘం నిన్న ఇక్కడ ప్రత్యేక సమావేశంజరిపి పట్టణంలో ఇండ్ల పన్నులను సవరించేందుకు ఒక ప్రాతిపదికను ఆమోదించింది.

ఈ విధానం వల్ల లోగడ కంటే ఇండ్ల పన్నులు పెరగడం జరుగుతుంది.

పురపాలకసంఘం సమావేశం నిన్న మధ్యాహ్నం మున్సిపల్ కార్పొరేట్ హాలులో చైర్మన్ డాక్టర్ గడ్డె పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది.

ప్రారంభంలో మున్సిపల్ కార్యదర్శి శ్రీ వేణుగోపాల్ మాట్లాడుతూ లోగడ పురపాలక సంఘం తీర్మానించిన అంశాలు చాలా తక్కువగా ఉన్నవనీ, దీనివల్ల పురపాలకసంఘానికి చాలా నష్టం వాటిల్లుతుందనీ చెప్పారు. ప్రభుత్వం నుంచి కొత్తగా ఒక ఉత్తర్వు వచ్చిందనీ వెయ్యి రూపాయలనుంచి 10 వేల వరకు గల పెట్టుబడి విలువపై శ్లాబుకు 1 శాతానికి తగ్గకుండాను, 10 వేలనుంచి 25 వేల వరకు 1 శాతానికి తగ్గకుండాను, 25 వేలకు పైగా 1.25 శాతానికి తగ్గకుండాను పన్ను ఉండాలనీ ఆ ఉత్తర్వులో ప్రభుత్వం సూచించిందనీ ఆయన చెప్పారు. మరి పురపాలక సంఘం లోగడ చేసిన ప్రతిపాదనలను సవరించవలసిందిగా ఆయన కోరారు.

సభ్యులు సుదీర్ఘమైన వాదప్రతివాదాలు చేశారు.

తాముకూడా ప్రస్తుతి పదవికి అభ్యర్థిగా నిలబడుటకు ముందు జరిగిన సంఘటనలు ఆయన వివరించారు. తను ఒకలోజున పార్లమెంటు సమావేశం ముగిశాక తిరుపతి బయలుదేరి వెడుతూ వుండగా తమను శ్రీమతి ఇందిరాగాంధి మా గ్లాడుటకు రావలసిందిగా కబురు పంపారనీ, అపుడు రాష్ట్రపతిపదవికి నిలుచుటకు తమను ముందు ప్రధానమంత్రి స్వయంగా కోరారనీ, అంతకుముందు రాష్ట్రపతిపదవికి పోటీచేయాలని ఎన్నడూ తాము అనుకో లేదనీ, తమకంటే సీనియర్ నాయకుడైన శ్రీ నిజలింగప్ప కామరాజవంటివారు వున్నారనీ, తాము రాష్ట్రపతిపదవి పనిచేయనికి ఇంకా అంత పెద్దవయస్సులో లేము. ఇంకా రాజకీయాలలో చురుకుగా కొంతకాలం పాల్గొనదలిచామని తెలియజేశామని శ్రీ సంజీవరెడ్డి వివరించారు. ఈ అభిప్రాయాలను ప్రధాని పెట్టవేసి, సభ్యతగా వ్యవహరించుటలో సమర్థ్యం చూపినదృష్ట్యా రాష్ట్రపతి పదవికి అందరికంటే మీరే తగినవారని శ్రీమతి గాంధి అని తమను ఒప్పించారన్నారు. అయితే తమను నిశ్చయంగా ఎన్నుకోకుండానే నిలబడమనే వరకు పై పైమాటే చెప్పారు. ఆ తర్వాత తాము విదేశపరిటనకై వెళ్ళి ఒక నెల ఆయాత్ర తిరిగి వచ్చామనీ, ఆపాటికి తగాదా అంతా చెలరేగుటం అయిందనీ అన్నారు. లోగడ ఇటువంటి వివాదాలు తలెత్తినప్పుడు, సర్దుబాటు చేసేందుకు శ్రీనెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వంటివారు వుండేవారు. విభేదాలను సర్దుబాటు చేసుకోవలసిందిగా వీళ్ళకులకు వారు ఆదేశించగలిగేవారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి ఉన్నతపదవిలోవున్నా చాలమంది ప్రధానమంత్రులకంటే చిన్నవారు.

దేశంలో పేదరికం నిర్మూలించ నిశ్చయించుకొని తమకు అడ్డుతగులుతున్నారని శ్రీమతి ఇందిరాగాంధి చెబుతున్నారు. ఎవరు దీనికి అడ్డుతగులుతారు ? శ్రీ నిజలింగప్పగానీ, శ్రీ కామరాజుగానీ, తాముగానీ పేదరికం నిర్మూలనకు అడ్డుతగిలే వాళ్ళుకాదు కానీ, తమకు మొదటినుంచి దారిద్రం అంటే ఏమిటో తెలుసనీ, శ్రీమతి ఇందిరాగాంధి సంపన్న కుటుంబంలో జన్మించారనీ, ఆమెమామిత్రులందరూ ఉన్నతస్థానాలలోనివారేననీ, అందుచేత పేదరికం అంటే ఆమెకు ఏమీ తెలియదని అన్నారు. పైగా స్వతంత్రం వచ్చినప్పటినుంచీ అధికారంలో వున్నది ఆమెతండ్రి శ్రీ నెహ్రూయే. ఆయన చెప్పిన నిర్ణయాలను కాదని ధైర్యం మాలో ఎవరికయినా వుందేదా? ఆతర్వాత శ్రీ శాస్త్రివున్న కొద్దినెలలూ పాలనాధికారంలో వుంటున్నది శ్రీమతి ఇందిరాగాంధియే. దేశంలో పేదరికం నిర్మూలనకు ఎవరు ఎవరికి అడ్డుపడినట్లు ? అని శ్రీ సంజీవరెడ్డి ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ విబంధ విధానం సక్రమంగా అనుసరించేవారు. కాని ఇప్పుడు ప్రధానమంత్రి పార్టీలో చీలికవలన తమపదవి నిలబెట్టుకోటం కోసం రష్యా ఏజంట్లు అయిన మితవాద కమ్యూనిస్టులపై ఆధారపడవలసి వస్తున్నది. అందుకని మన విబంధ విధానం గాలికి వదిలివేయబడింది. అతివాద కమ్యూనిస్టులు రహస్యంగా పిస్టోలనుంచితప్పించుకున్నారు. మితవాద కమ్యూనిస్టుల మద్దతు కొనసాగించుకోవలంటే ప్రధానమంత్రి వారిపంథ అనుసరించటం తమవిధి. అందుకని అన్ని ఉన్నత పదవులూ నిర్వహించి ఎట్టి కీలకపదవీ వాటాహాలులేని మేము పరిఅయిన వంద ఏమిటో ఆమెకు చెప్పవలసి వచ్చింది. దేశాన్ని నియంత్రిత్వం నుంచి కాపాడుటకు అలా చేశాం. శ్రీ నెహ్రూ ఎప్పుడూ వాక్స్వాతంత్ర్యం గౌరవించేవారు. పత్రికా స్వాతంత్ర్యం మన్నించేవారు. ఇపుడు ఆ రెండు స్వాతంత్ర్యాలు అగ్గిపాలున్నవి. పత్రికా సంపాదకులను పిలిచి మీవ్రాయవలసింది వారికి చెప్పుతున్నారు. అప్పుడు సభలో ఒకరు తెలంగాణా గురించి ప్రసంగిస్తారు అని అడిగారు. ఆప్రశ్న సమాధానం ఆడుగుతారు ? మూడెళ్ళబట్టి యీ రాజకీయాలతో నాకు సంబంధంలేదు. రోజు ఇక్కడకు వచ్చేమంత్రులను ఆడగండి. వాళ్ళను అడగ నిచే వారికి పోలీసులరక్షణ వెంటవుంటుంది కనుక మీరు వారంటే భయపడి నన్ను అడుగుతున్నారేమో అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. (స్వ. వి)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము

ప్రకటన

నెం. 47/ఎసిఎ. 1/70—తేది 15 జనవరి, 1970

1969—70 విద్యా సంవత్సరమునకు బి. ఎస్. సి. (అగ్రికల్చర్) మరియు బి. యస్. సి. ఎస్సి. ఇంటిగ్రేటెడ్ మొదటి ఏడాది తరగతులలో ప్రవేశము.

రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాలలో బి. ఎస్సి. (అగ్రికల్చర్) ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి ఏడాది తరగతులలోనూ, రాజేంద్రనగర్, పశుసైన్స్ కళాశాలలో బి. వి. ఎస్సి. ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి ఏడాది తరగతిలోనూ ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతము నకు చెందిన అభ్యర్థుల నుంచి ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

పై కోర్సులలో ప్రవేశ నిమిత్తము దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులను రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, కాంప్ ఆఫీసు "బిర్లాసౌధ" సోమాజిగూడ, హైదరాబాదు—4 నుంచి ఒక్కొక్కటికి రూ. 2—00 వ్యయంగా తేదీ నమిలర్థరు ద్వారా చెల్లించి పొందవచ్చును. దరఖాస్తుఫారం, ప్రాస్పెక్టసులను పోస్టుద్వారా పొందదలచిన అభ్యర్థులు తమ పుస్తె చిరునామాను ఏ కోర్సుకు దరఖాస్తు కావలసినది నమిలర్థరు కూపన్‌లో స్పష్టంగా వ్రాయవలెను.

బి. ఎస్సి. (అగ్రికల్చర్), బి. వి. ఎస్సి. ఇంటిగ్రేటెడ్ కోర్సుల మొదటి సంవత్సరము తరగతులలో ప్రవేశమునకు అందవలసినవర్హతలు:—(ఎ) ఈ క్రింది సబ్జక్టులలో యే రెండింటిలోనైనను పి. యు. సి. తేదా హెచ్. ఎస్.(ఎం.పి) ఎస్. పి. తేదా హెచ్. ఎస్. సి. పి. పి. ఎస్. పి. తేక వీటికి సమానముగా గుర్తించబడిన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను.

బి. ఎస్సి. (అగ్రికల్చర్) (1) ఫిజికల్ సైన్సెస్ (2) బయోలాజికల్ సైన్సెస్ తేక హ్యూమరల్ సైన్సెస్ (3) అగ్రికల్చరల్ సైన్సెస్ (4) మాథమాటిక్స్ బి. వి. ఎస్సి. (1) ఫిజికల్ సైన్సెస్ (2) బయో లాజికల్ సైన్సెస్ తేక హ్యూమరల్ సైన్సెస్ (3) మాథమాటిక్స్.

బి. వి. ఎస్. సి. (అగ్రికల్చర్) మరియు బి. వి. ఎస్. సి. కోర్సులలో ప్రవేశము కోరు విద్యార్థులు కులములు, విద్యార్థులు తెగల తెలంగాణ

'మేము విదేశాలలో పుండి వచ్చాకా...భారతీయ చిత్రాలు చూడలేక పోతున్నాను . .
'అలుగే. . . "అన్‌మోల్‌మోతి."సినిమా చూడాం. . .
థ్రిల్లర్ !. . .టెక్నికల్‌గానూ . . టెక్నిలోనూ కూడా. . . హాలీవుడ్ చిత్రాలతో సరి తూగే చిత్రం !

ఆకాశవాణి

గురువారం, జనవరి 22

హైదరాబాదు—ఎ

(405.4 మీ)

ఉ. 6.25 వందేమాతరం 6.00 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.45 హెచ్. ఎస్. గురురాజాచార్ 8.00 విజయవాడజపతి మ. 11.45 ఉప్పుల ప్రత్యేక పాటశాలకు 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 హెచ్. ఎస్. గురురాజాచార్ 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.00 బాలమిత్ర 7.15 పురాణ కాలక్షేపం 7.00 లలిత సంగీతం 8.00 మీకు కోరిన పాటలు 8.30 పరిచయపత్రం 8.45 జానపద గేయాలు 9.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమము 9.30 శ్రీకృష్ణ రాయబారము 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 జ్యోత్స్న పద్య

మ. 2.00 ఎల్. రాయన్న: క్లారినెట్ 2.20 ఎల్. రాయన్న క్లారినెట్ 2.50 సుగంసంగీత్

రా. 8.00 ఎల్. రాయన్న : క్లారినెట్ 8.25 మనందా పట్నాయక్ 9.00 చిత్ర బిట్ సే 10.00 పాశ్చాత్య సంగీతం 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 భక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాటలు 7.45 మనకోసం కవితా దేవి 8.30 పిల్లల మీరాదాసు: నాదస్వరం

మ. 11.45 పాటశాలకు 12.00 కార్మికుల కార్యక్రమము 1.40 మీకు నచ్చిన పాటలు

సా. 5.30 పిల్లల మీరాదాసు: నాదస్వరం 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామజ్యోతి 6.30 చిత్రతరంగిణి 7.15 పంటపొలాలు 7.45 లలితసంగీతం 8.00 ఉభయభారతి 8.25 గానసుధ 9.15 లలితసంగీతం 9.30 అ. భా. నాటకకార్యక్రమము 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.45 సంగీతోత్సవం 7.30 టి. వి. నమస్కారాయం 8.45 గీత సంధారి 9.15 శారదా రామనాథన్ 10.00 ఎస్. డి. రాజగోపాల్ 10.30 పాపాలాల్ క్లారినెట్

మ. 11.55 జానపద సెలయేరుగల్ 12.00 ఎల్. భారతి, ఎ. నిత్యకళ 12.15 వాద్య సంగీతం 1.00 శారదా రామనాథన్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.30 సంగీత పాటలు 6.15 కార్యక్రమ వివరణ 6.45 చిత్రగానం 8.00 అరుత్సా 9.15 వాద్యసంగీతం 9.25 ఈ మధ్యనే పాట 9.30 అ. భా. నాటక కార్యక్రమము 10.15 వాద్యసంగీతం 11.00 జనగణమన.

టుటికోరిన్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ఏర్పాట్లు

తమిళనాడ్ గవర్నర్ వివరణ : రాష్ట్రంలో భూమిలేనివారికి 5 లక్షల ఎకరాల పంపిణీ

మద్రాసు, జనవరి 20

తిరునల్వేలి జిల్లాలో టుటికోరిన్ వద్ద ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన నిధులు, విదేశ మారక ద్రవ్యం సంపాదించడానికి కృషి జరుగుతున్నదని తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్ సింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

శాసనసభ శాసనమండలి సంయుక్త సమావేశంలో రాష్ట్ర గవర్నర్ ప్రసంగిస్తూ ఇంకా యిలా చెప్పారు:

ఈ ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన నిమిత్తం దక్షిణాది పెట్రో కెమికల్స్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌అనే సంస్థ రిజిస్టరుచేయబడింది.

టుటికోరిన్ వద్ద ప్లాస్టిక్స్ రసాయన ద్రవ్యాలు ఉత్పత్తి చేయడానికి అరుకోట్ల రూపాయల వ్యయంతో ఒక ఫ్యాక్టరీస్థాపనకు నిధులు పూర్తి అయినవి.

మద్రాసు నమీపంలో భన్నూరువద్ద ఇండస్ట్రియల్ కెమికల్ ఇండస్ట్రీస్ వి. సి. ఐ. ఒక ఔషధాల ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నది. మంలూరు పెట్రోలియం, కెమికల్స్ సంస్థ మద్రాసులో ప్రారంభం కానున్నది.

సేలంలో ఉక్కుఫ్యాక్టరీస్థాపన విషయమై కేంద్ర ప్రభుత్వం త్వరలో అనుకూలమైన నిర్ణయం గైకొనగలదని ఆశిస్తున్నాము.

మద్రాసులో చమురు శుద్ధి కర్మాగారం లోని ఉప ఉత్పత్తులను వినియోగించడానికి ఒక పెట్రో—కెమికల్ సంస్థను స్థాపించే నిమిత్తం ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ అనే సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నది. ఈ ప్రాజెక్టు స్థాపనకు సుమారు రు. 200 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

పట్టణాలలోను, గ్రామాలలోను భూమి లేనివారికి భూములు సాధ్యమైనంత అధికంగా ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం తన విధిగా పెట్టుకున్నది. ఈ ఏడాదిలో లక్షఎకరాల భూమిని పంచిపెట్టాలన్న లక్ష్యం నేరవేర్చబడింది.

ప్రతి జిల్లాలను ఒక తాలూకాలో జనాభాబంధి రద్దు చేసి దానిస్థానంలో గ్రామ కొత్తలు అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు సేవ చేసేదిగా రూపొందించడం ప్రభుత్వం తన లక్ష్యంగా పెట్టుకున్నది.

—:o:—

ఉక్కు ఫ్యాక్టరీ నమూనాలను తయారుచేసే సంస్థ ఏర్పాటు

సోవియెట్ యూనియన్‌తో ఒప్పందం

రాంచి, జనవరి 20 : దేశంలో భారీ పరిశ్రమ సంబంధమైన నమూనాలనన్నిటిని ఒక దానిని నెలకొల్పడానికి సోవియట్ యూనియన్‌తో ఇటీవల మాస్కోలో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు కేంద్ర ఉక్కు భారీ ఇంజనీరింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

భారతప్రభుత్వం అవసరం కోసం ఎదురు చూస్తున్నామని లయన్ అన్నారు.

ఇనుప ఖనిజం త్రవ్వకం దగ్గర నుంచి ఉక్కు ఉత్పత్తి వరకు పూర్తి ఉక్కు కర్మాగారానికి కావలసిన నమూనాల పత్రాలు తయారీని తమసంస్థ చేపట్టగలదనిలయన్ తెలిపారు.

ఒకే యీతలో మూడు దూడలు

పిఠాపురం సమితి నాగులపల్లిలో సంఘటన

కాకినాడ, జనవరి20: పిఠాపురం పంచాయితీ సమితిలోని నాగులపల్లి గ్రామంలో ఒక ముసలి గేదె ఒక యీతలో మూడు దున్న పిల్లలను పెట్టింది. దూడలన్నీ నూనూగులుగానే ఉన్నాయి. దూడలు సజీవంగా ఉన్నాయి.





బరింపరాని తలనొప్పి నిమిషాలలో పోయింది !

అమృతాంజనం

ప్రభావంవల్లనే! తలనొప్పి, జలుబులు, పెజుకులు, కండరాలనొప్పి—వీటిని తప్పక చల్లగా తగ్గించుతోంది. బాధగా ఉన్న చోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అరాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 పైసలకు కలిసినది. నొప్పులను, జలుబులను తప్పక, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్,
మదరాసు - బొంబాయి - కలకత్తా
న్యూ ఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

AM-3339

కోమర్రు గామ పంచాయతి — టెండరు నోటీసు

తణుకు తాలూకా కోమర్రు గ్రామ పంచాయితీ ఈక్రింది పనులు చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడ్డాయి. పనులు గ్రామ పంచాయితీ బోర్డువారి గారివేగాని వారియొక్క అధికారము పొందిన వారియొకరివేగాని 26—1—70 తేదీ మధ్యాహ్నము 3 గంటలలోగా దీన్ని కొనబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన పెద్దల సమక్షమున టెండరు తెరవబడును. తదితర వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర. నెం	వివరము	ఎస్టిమేటుమొత్తం	డిపాజిటు
1.	కాళ్ళవెరువు లోతు చేయుట.	3100/—	155/—
2.	మురుగుకాలువ పీఠికి నెట్టబడియుట	2100/—	105/—
3.	కాకితవారి పిఠి (4) కుంట్లగట్టు (5)పడ్డివారి పిఠిపనులు రట్టిష్ చేయుట.	2000/—	100/—

గ్రామ పంచాయితీ ఆఫీసు
తేది 12—1—70.

ముత్తిరెడ్డి రామారావు,
సర్పంచ్.

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పళ్లచిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఇగుళ్ళు మరియు పళ్ళ జాగ్రత్తకై ప్రత్యేకముగా నూత్నకరింపబడినది. ప్రతి రాత్రి, ఉదయమూ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు వేసి మీ పళ్ళను బ్రష్‌తో తోముకుంటే నిశ్చయంగా మీ ఇగుళ్లు ఆరోగ్యవంతమైనవిగాను, మీ పళ్ల దృఢముగా, దిగనిగ లాడేవిగాను వుంటాయి.

ఉచితము ! 'పళ్ళు ఇగుళ్ళను గురించి తీసుకోవలసిన శ్రద్ధ' అనే రంగులచిన్న పుస్తకం. ఇంగ్లీషు తెలుగు భాషల్లో లభిస్తున్న యీ చిన్న పుస్తకము కావలసిన యెడల యీ కూపన్‌ను 1 పైసా తపాలా బిళ్లతోపాటు (తపాలా ఖర్చుల నిమిత్తం) మానర్స్ డెంటల్ అడ్వయిజర్ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం 10031 బొంబాయి-18 పంపండి.

పేరు _____ వయస్సు _____
చిరునామా _____ Z-3
భాష _____

ఫోర్‌హాన్స్ ఒక దంతవైద్యునివే నిర్మింపబడిన టూత్ పేస్టు

6W-1067 TEL

భారత దేశంలో మొట్ట మొదటిసారి

కృష్ణ మీకు సమర్పిస్తున్నారు
వంట గది కొక వింత సోయగం

డ్యూరాలియం®

డ్యూరాలియం పాత్ర సామగ్రితో, మీవంట గదిలో వెలుగు నింపండి. పాత్ర సామగ్రికి, ఇతర వంట సామానులకు డ్యూరాలియం మిక్కిలి అతికినది. ఎక్కువ కాలం మన్ను తుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ కన్న గట్టిదనం ఎక్కువ. బరువు తక్కువ. తళతళ లాడుతూ, కన్నుల పండువుగా ఉంటుంది. కాని, వెలమాత్రం స్టెయిన్ లెస్ స్టీల్ వెలలో మూడవ వంతే ఉంటుంది. అల్యూమినియం త్వరితంగా, సరిసమానంగా వేడిని వ్యాపింప జేయు గుణం వల్ల, వంట చెఱకు ఖర్చును డ్యూరాలియం తగ్గిస్తుంది. అందు వల్ల, ఇంటి ఖర్చులు పొదుపును గురించి ఆలోచించే ఇల్లాలు డ్యూరాలియం పాత్రలనే, ఎల్లప్పుడు, అభిమాని స్తుంది.

డ్యూరాలియం వస్తువులు తోముట తేలిక వాడుట సులభం

డ్యూరాలియం

వెండి వంటిది ★ గీఱలు పడవు, ★ తోముటతేలిక ★ వాడుట సులభం.
సబ్బు నీళ్లు, లేక డిటర్జెంట్ తో మాత్రమే డ్యూరాలియం పాత్రలను తోమండి. ఇసుక, బూడిద, ఇనుప పీచు వంటి వాటితో డ్యూరాలియం పాత్రలను తోముట మంచిది కాదు

డ్యూరాలియం కార్పొరేషన్ (ఇండియా)
నం.88, సర్వోదయా నగర్, ఎస్ వి వంత్రాపోర్ లేన్, బొంబాయి-4

అల్యూమినియం అనకండి. డ్యూరాలియం అనండి

శ్రీకృష్ణా మెటల్ వర్క్స్ (బొంబాయి, థాణా)

సకలేల విషయంలో జాగ్రత్త—డ్యూరాలియం పాత్రలనే అడిగి తీసుకోండి.

GUJARAT

డ్రా తేదీ:
జనవరి 25వ తేదీ

లక్షాధికారులు



మైసూరు రాష్ట్రం లాటరీ

4 ప్రథమ బహుమతులు ఒక్కొక్కటి
రు. 2,50,000 లు
4 ద్వితీయ బహుమతులు ఒక్కొక్కటి
రు. 1,00,000 లు
4 తృతీయ బహుమతులు ఒక్కొక్కటి
రు. 50,000 లు
4 చతుర్థ బహుమతులు ఒక్కొక్కటి
రు. 25,000 లు

ఇవిగాక మరొక 4260 ఇతర బహుమతులు
20 పంచమ బహుమతులు ఒక్కొక్కటి రు. 10,000 లు
40 షష్ఠమ బహుమతులు ఒక్కొక్కటి రు. 5,000 లు
200 సప్తమ బహుమతులు ఒక్కొక్కటి రు. 1,000 లు
400 అష్టమ బహుమతులు ఒక్కొక్కటి రు. 500 లు
3600 నవమ బహుమతులు ఒక్కొక్కటి రు. 100 లు
ఒక్కొక్క టిక్కెట్టు ఖరీదు 1 రూపాయి మాత్రమే

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
(లాటరీ డివిజన్)
హరివిలాస్, 38, కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు-1-బి.

maal MG/32/M.TE.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Ramakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor : S. Sambhu Prasad. Phone 5667 & 5226